RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:52 MONDAY,JULY 20,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :52 సోమవారం, జూలై 20, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# గాంధీభవన్‌కు రావొద్దు..

## నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన
- గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



తెలంగాణ పత్రిక : ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించ బోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ మిగతా2లో



## గర్జించిన కవితమ్మ కోరుట్ల పాంచజన్య సభలో

# ప్రజా శంఖారావం.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అవినీతిపై రాజీలేని పోరాటం.. ఐదు సూత్రాల సంకల్పంతో తెలంగాణ రక్షణ సేన ప్రస్థానం కోరుట్ల, జూలై 19 తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజా హక్కులను కాపాడటమే ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోరుట్ల గడ్డపై సరికొత్త చరిత్రను లిఖించింది. ఇక్కడ నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'కు ప్రజలు, శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. ఈ బహిరంగ సభలో భారతీయ జనతా మిగతా12లో

# ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణ పత్రిక జూలై 19: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి. విద్యుత్ మిగతా2లో

- రొంపేడు గ్రామంలో 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన.
- ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం
- విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం.
- 1912 టోల్ ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్‌లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు.
- వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

# రైతులు ఆరుతడి పంటలకే మొగ్గు చూపాలి



- సమష్టిగా నిలబడదాం.
- మిషన్ మోడ్‌లో ఎల్‌నినోను ఎదుర్కొందాం.
- కరీంనగర్‌లో ఉమ్మడి జిల్లా సమీక్షలో జిల్లా ఇన్చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక జూలై 19: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు మిగతా2లో



# వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి

## రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ పత్రిక జూలై 19 కరీంనగర్ : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రాష్ట్రవ్యాప్త ంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఉద్యమంలా చేపట్టాలని, ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చే సమయ ంలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి (మాండేటరీ) చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.కరీంనగర్ మిగతా2లో

# యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి



## కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు

తెలంగాణ పత్రిక జూలై 19: రాష్ట్రంలో నిరుద్యోగ నిరసనలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. నిరుద్యోగ యువతను కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం మిగతా2లో

## గుడ్‌న్యూస్.. మరోసారి 3 నెలల రేషన్ సరుకులు..

# ఆగస్టు 1 నుంచి పంపిణీ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇది వరకు సాధారణంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 రోజుల పాటు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్ ఒకేసారి ఇవ్వనుండటంతో ఆగస్టులో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యంప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మరోసారి 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆహార సరఫరా, వినియోగదారుల వ్యవహారాల శాఖ కీలక ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పుడు రేషన్ కార్డు లబ్ధిదారులు మూడు నెలల రేషన్‌ను ఒకేసారి పొందనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026



ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సరిపడా రేషన్‌ను ఏకకాలంలో కేటాయించాలని సంబంధిత శాఖ నిర్ణయించింది. వర్షాకాలంలో తలెత్తే రవాణా, నిల్వ సవాళ్లను పరిష్కరించి, తద్వారా దేశంలోని పేద కుటుంబాలు రేషన్ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చేయడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశ్యం. మిగతా2లో

# టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కి ఈశ్వరమ్మ లేఖ..




2

# ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట

- ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్
- దీంతో ట్రంప్ సంతకానికి విలువే లేదని తేలిందన్న సుప్రీం లీడర్

తెలంగాణ పత్రిక:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ మిగతా2లో



## భూత్పూర్‌లోని పౌల్ట్రీఫారంపై

# ఈగల్ ఫోర్స్ దాడి..



అల్ప్రాజోలం స్వాధీనం

2



రైతులకు నీళ్లు ఇచ్చేదాకా..

# వదిలిపెట్టం

# గాంధీభవన్‌కు రావొద్దు.. నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. చైర్మన్ పదవులు, పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

## గుడ్‌న్యూస్.. మరోసారి 3 నెలల రేషన్ సరుకులు.. ఆగస్టు 1 నుంచి పంపిణీ..!

ఇది వరకు సాధారణంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 రోజుల పాటు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్? ఒకేసారి ఇవ్వనుండటంతో ఆగస్టులో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యం ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మరోసారి 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆహార సరఫరా, వినియోగదారుల వ్యవహారాల శాఖ కీలక ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పుడు రేషన్ కార్డు లబ్ధిదారులు మూడు నెలల రేషన్‌ను ఒకేసారి పొందనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సరిపడా రేషన్‌ను ఏకకాలంలో కేటాయించాలని సంబంధిత శాఖ నిర్ణయించింది. వర్షాకాలంలో తలెత్తే రవాణా, నిల్వ సవాళ్లను పరిష్కరించి, తద్వారా దేశంలోని పేద కుటుంబాలు రేషన్ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చేయడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశ్యం. ఆగస్ట్ 1వ తేదీ నుంచి మూడు నెలలు అంటే ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన సరుకులు ఒకేసారి ఇవ్వనున్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం (NFSA) కింద ఈ రేషన్‌ను లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. కార్డుదారులు గానీ, ఫెయిర్ ప్రైస్ షాపు యజమానులు గానీ ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.ఇది వరకు సాధారణంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 రోజుల పాటు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్? ఒకేసారి ఇవ్వనుండటంతో ఆగస్టులో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యం అందించాల్సి ఉంది. ప్రతి రేషన్ కార్డుదారు మూడుసార్లు వేలి ముద్రలు వేయాల్సి ఉంటుంది. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు రెండు, మూడుసార్లలో సరిపడా బియ్యాన్ని రవాణా చేస్తారు. చిన్న దుకాణాలకైతే ఒకేసారి, పెద్ద దుకాణాలకు రెండు, మూడుసార్లు నిల్వకు అనుగుణంగా రవాణా చేస్తారు. గత ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ ఇలాగే ఒకే నెలలో పంపిణీ చేశారు.

# రైతులకు నీళ్లు ఇచ్చేదాకా.. వదిలిపెట్టం

కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్ద మోటార్లు ఆన్ చేసి.. రైతన్నకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు వచ్చినవి వచ్చినట్లు కిందకి వదులుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్ధిపేటలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రతి చుక్కని పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒడిసి పడుతుందని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తిడుతున్నారని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. కేసీఆర్‌ను తిడితే నీళ్లు రావని.. మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని నేతలకు హరీశ్ రావు చురకలంటించారు. రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల ఉసురు పోసుకోవద్దంటూ ప్రభుత్వానికి హితవు పలికారు. నీళ్లు లేకుంటే విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర పరిణామాలకు నీదే బాధ్యత అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్ర భవిష్యత్తును పణంగా పెడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. భద్రాచలం కొట్టుకుపోతు ందంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని అన్నారు. నీళ్లు ఇవ్వడం ఇష్టం లేక ఆయన అలా మాట్లాడుతున్నారని చెప్పారు. వేషాలకు పోవద్దంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అన్ని రిజర్వాయర్లు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 శాతం తెలంగాణకు సాగు నీరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. రైతులకు నీళ్లు ఇచ్చే దాక ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.

## ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు . తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతో ందన్నారు. సింగరేణి ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్, బోర్ బావులు, పంపుసెట్లు, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, అవసరమైన పరికరాలు, సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై, విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

# రైతులు ఆరుతడి పంటలకే మొగ్గు చూపాలి

ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్, సంజయ్ కుమార్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, మేయర్లు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, విద్యుత్ సరఫరా, రైతులకు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళిక తీసుకుంటున్న చర్యలను సమావేశంలో వివరించారు.జిల్లాల కలెక్టర్లు సిపి ఎస్పీలు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు ఇరిగేషన్ భూగర్భ జలాలు, విద్యుత్తు, జిల్లా స్థాయి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలపై కూడా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదుకాకపోవచ్చని, అందువల్ల ముందస్తు చర్యలే ప్రజలను రక్షిస్తాయని పేర్కొన్నారు.గ్రామ గ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగును నేల స్వభావానికి అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు, ప్రజలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందరం సమిష్టిగా నిలబడి, మిషన్ మోడ్‌లో పనిచేసి ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమిద్దాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి.

జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలోకి పంపించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉమ్మడి గొంతుకతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు. ప్రకృతి విపత్తును ఎవరూ ఒంటరిగా ఎదుర్కోలేరని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కదిలితేనే ఎల్‌నినో సవాల్‌ను అధిగమించగలమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి..

గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 పరీక్షలను ఎందుకు సక్రమంగా నిర్వహించలేకపోయారో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడినందుకు ముందుగా బీఆర్ఎస్ నేతలే యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యోగ నియామకాలు వేగవంతం అయ్యాయని మంత్రి స్పష్టం చేశారు. తాము ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాల భర్తీని పూర్తి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. 'మీ పదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయగలరా?' అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ నిరుద్యోగుల పక్షానే ఉంటుందని, ప్రతిపక్షాల ట్రాప్‌లో పడి యువత తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## భూత్పూర్‌లోని పౌల్ట్రీఫారంపై ఈగల్ ఫోర్స్ దాడి..

మరో 23 మంది పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై క్రైమ్ నెం.20/2026 కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మలేలా జయప్రకాశ్ గౌడ్‌ను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. 2025లో ఇదే కేసులో అతడు అరెస్టయ్యాడు. ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. అనంతరం బెయిల్‌పై విడుదలై.. మళ్లీ డ్రగ్స్ తయారు చేయడం ప్రారంభించినట్లు ఈగల్ ఫోర్స్ గుర్తించింది. అలాగే ఇదే కేసులో కృష్ణయ్య గౌడ్ కీలక నిందితుడుగా ఉన్నారని తెలిపింది. అతడు కూడా పరారీలో ఉన్నాడని పేర్కొంది. అతడు పలుమార్లు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడని వెల్లడించింది. తాటి కల్లులో కల్తీ కోసం ఈ అల్ప్రాజోలం తయారు చేస్తున్నట్లు ఈ దర్యాప్తులో నిందితులు వెల్లడించారని ఈగల ఫోర్స్ తెలిపింది. పౌల్ట్రీ పారంలో ఈ అల్ప్రాజోలం తయారీ యూనిట్‌ను ధ్వంసం చేసింది. ఇక పరారీలో ఉన్న వారిలో రసాయనాల సరఫరాదారులు, వ్యాపారులు కూడా ఉన్నట్లు గుర్తించింది. జీడిమెట్ల, ప్రశాంత్‌నగర్, ఫతేనగర్, బాలానగర్ ప్రాంతాల నుంచి ఈ రసాయనాల సరఫరా చేసినట్లు కనుగొంది. డ్రగ్స్ తయారీకి అవసరమైన రసాయనాలు సరఫరా చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఫోర్స్ వివరించింది.

## టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కి ఈశ్వరమ్మ లేఖ..

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కి యాదగిరిగుట్ట బోర్డు మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. 24 పేజీలతో ఈ లేఖ రాశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జక్కిడి శివ చరణ్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డిలపై చర్యలు తీసుకోకపోవడంతో తనపై బీసీ సంఘాల నుంచి ఒత్తిడి వస్తోందని లేఖలో పేర్కొన్నారు. జక్కిడి శివ చరణ్ రెడ్డిపై చర్యలు తీసుకోకుండా ఆయనకు గన్‌మెన్‌ను కేటాయించారని ఈశ్వరమ్మ యాదవ్ తెలిపారు. బాధితులమైన తమకు రక్షణ కల్పించాల్సింది పోయి అతనికి గన్‌మెన్‌ను కేటాయిస్తారా..? అని ప్రశ్నించారు. ఈ విషయంపై బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. గతంలో క్రమశిక్షణ ఉల్లంఘించిన సర్వే సత్యనారాయణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, భార్గవ్ దేశ్ పాండే, యూత్ కాంగ్రెస్ లీడర్ రాఘవేంద్ర గౌడ్‌లను సస్పెండ్ చేశారని ప్రస్తావించారు. తక్షణమే జక్కిడి శివ చరణ్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని ఈశ్వరమ్మ యాదవ్ డిమాండ్ చేశారు.

## ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విమర్శించారు. ఇటీవల ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)ను అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. దీంతో ట్రంప్ సంతకం విలువలేనిదనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. ఇరాన్ ప్రజలకు విడుదల చేసిన సందేశంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. జూన్ 18న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య కుదిరిన ఎంఓయూను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. ఈ చర్యతో అమెరికా అసలు స్వరూపం మరోసారి బయటపడిందని, ఒప్పందాలను ఉల్లంఘించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని కొనసాగిస్తూ ఇరాన్‌పై మరింత ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని ఖమేనీ హెచ్చరించారు. రెసిస్టెన్స్ ఫోర్సెస్‌తో కలిసి తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ ఎంఓయూ ప్రకారం 60 రోజుల్లో తుది ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు జరపాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరాన్‌పై అమెరికా వరుసగా దాడులు చేయగా, ప్రతిగా ఇరాన్ కూడా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అమెరికా ఇప్పటికే ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించినందున తాము కూడా ఎంఓయూ కింద ఉన్న నియమాల అమలును నిలిపివేసినట్లు ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది తెలిపారు. ప్రస్తుతం తమ ప్రాధాన్యం దేశ రక్షణేనని, చర్చల గురించి ఎలాంటి ప్రక్రియ కొనసాగడం లేదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం, వాటర్ బాటిళ్ల పంపిణీ


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 19, తెలంగాణ పత్రిక



"అన్నదాత సుఖీభవ" అనే నినాదంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ ఆవరణలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాదం మరియు వాటర్ బాటిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరాశ్రయులు, ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులు, వీధి యాచకులకు ప్రేమతో అన్నప్రసాదం అందజేసి, తాగునీటి వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ, దాతల సహకారంతో ప్రతి ఆదివారం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు ఎడ్ల తిరుపతి గారి పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో అన్నప్రసాదం, వాటర్ బాటిళ్ల పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమానికి సహకరించిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, చకినాల విక్రమ్, వాసాల హరిప్రసాద్, గొంటి నవీన్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కొత్తగూడెం జూలై 18(తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాబు క్యాంప్ గ్రామపంచాయతీ పరిధిలో దుర్గరాశి సమ్మయ్య కుమారుడు సతీష్ కుమార్తె పుష్పలంకరణ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ వేడుకకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆమె ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరీఫ్ ఖాన్, ఏ.వి. కోటిరెడ్డి, గొడ్డల యాదగిరి, కొండ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందించి, చిన్నారికి నూతన వస్త్రాలు, కానుకలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, బంధుమిత్రులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# బాధిత కుటుంబానికి అండగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 19, తెలంగాణ పత్రిక





కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన బండి లావణ్య మృతిచెందిన నేపథ్యంలో, ఆమె కుటుంబానికి ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని నేడు అందజేశారు. బాధిత కుటుంబానికి రూ.25,000 నగదు సహాయాన్ని భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షులు శ్రీ సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉపసర్పంచ్ నక్కల రాజు, శక్తి కేంద్రం ఇంచార్జి కటకం మహేష్, బూత్ అధ్యక్షులు ఆంధ్రపు శివ, ప్యారం అజీత్, ఇర్రి బాలరెడ్డి, గంగాడి బుచ్చిరెడ్డి, బద్ది చంద్రారెడ్డి, పొన్నాల సత్యం రెడ్డి, గంగాడి రవి, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పిట్ల నరేష్, సునీల్, దమ్మ రాజేష్తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాధలో ఉన్న కుటుంబాలకు అండగా నిలబడటం భారతీయ జనతా పార్టీ సంస్కృతి అని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కేంద్ర సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో కూడా ప్రజల కష్టసుఖాల్లో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# రేపు ఢిల్లీలో జరిగే 'సంసద్ మార్చ్'కు జిల్లా నుంచి భారీగా తరలిరావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపు


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 19, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి రేపు ఢిల్లీలో నిర్వహించనున్న 'సంసద్ మార్చ్'లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండు వినోద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రముఖ శాస్త్రవేత్త సోనం వాంగ్చుక్ దేశ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలని, పేపర్ లీక్ ఘటనలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. ఆ దీక్షను కేంద్ర ప్రభుత్వం భగ్నం చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఆసుపత్రిలోనే ఆయన నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సోనం వాంగ్చుక్ చేస్తున్న న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనకు సంఘీభావంగా నిర్వహిస్తున్న సంసద్ మార్చ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో ౹ూజు, జదీూజు, ×జూజు వంటి భిన్న సిలబస్ విధానాలు ఉండటం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో పోటీ పడటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల దేశవ్యాప్తంగా ఒకే విధమైన విద్యా సిలబస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కూలీ కుటుంబాలు, పేదలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు అరకాల రమేష్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీహరి, మండల అధ్యక్షుడు పోతుల గాంధీ బాబు, చిన్నోజి విద్యాసాగర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి నరేందర్, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా షేక్ ఫిరోజ్ పాషాకు నియామక పత్రం అందజేత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 19, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా షేక్ ఫిరోజ్ పాషా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ప్రజా) అధ్యక్షులు, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ (శీనన్న) , అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ షేక్ ఫిరోజ్ పాషా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



తానూర్:19జూలై:(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయంలో పింటూ మారాజ్ ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ, అభిషేకం, అర్చన, హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం బోనాలతో వీధుల్లో తిరుగుతూ, డప్పు వాయిద్యాలతో, పోతురాజుల విన్యాసాలుతో, ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి బోనం సమర్పించి, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యలతో ఉండాలని, వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ,మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిన పట్టా భూములు.. అమ్ముకోలేక రైతుల ఇబ్బందులు

ఇల్లంతకుంట, జూలై 19, తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో పడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరంగా భూములు అమ్ముకోవాలన్నా అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. గతంలో భూభారతి లో అప్లికేషన్ పెట్టుకున్నామని ఇప్పటివరకు ప్రొహిబిటేడ్ జాబితా నుండి తొలగించలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎమ్మార్వో ను వివరణ అడగగా ఆఫీస్ నుండి ఫైళ్లను, పంపడం జరిగింది. అవి ఆర్డీవో వద్ద ఉన్నాయా, కలెక్టర్ వద్ద ఉన్నాయా అనేది మా పరిధి కాదు" అని తెలిపారు. సామాన్య రైతులు ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగలేని పరిస్థితి ఉంది. కావున తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సవరణ చేయాలని రైతులు కలెక్టర్‌ను కోరుతున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ, ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిన సర్వే నంబర్లను వెంటనే సరిచేయాలని, ఈ ప్రొహిబిటెడ్ బాధ్యతలను ఎమ్మార్వోకు లేదా ఆర్డీవోకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లడం సామాన్య రైతులకు సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బాచుపల్లి నూతన సీఐ కి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ జూలై 19:

బాచుపల్లి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన పి.డి. నాయుడును నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సత్వర న్యాయం అందించేలా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బాచుపల్లి ప్రాంతంలో ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావడంతో పాటు నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించాలని కోరారు. నూతన సీఐ పి.డి. నాయుడు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జి రవీందర్ గుప్తా**



**కామారెడ్డి, జులై 29,( తెలంగాణ పత్రిక జిల్లాప్రతినిధి)**

తెలంగాణ రక్షణ సేన కామారెడ్డి నియోజవర్గ ఇన్చార్జి నంగు నూరి రవీందర్ గుప్తా ఆదివారం విలేకర్లసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గుప్తా మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంతంలో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నియోజవర్గంలో అన్ని కమిటీలు వేసి వాటిని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన 150 కోట్ల రూపాయలతో చేసే హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని ఆరోపించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు ఇబ్బందులు పడుతున్న అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎలాంటి పనులు జరగడంలేదని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ పంచ జన్యం పేరుతో ప్రజలకు సేవలు చేస్తూ ముందుకు వెళ్తుందని అధికారంలోకి రాగానే వాటిని నెరవేరుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు అరుణ్, మధు సాన తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా సమస్యకు పరిష్కారం

**-పోచమ్మ తల్లి గుడి బోరింగ్ పునరుద్ధరణ**

**జగిత్యాల ప్రతినిధి, జూన్ 19, (తెలంగాణ పత్రిక):**



జగిత్యాల పట్టణంలోని ఇందిరమ్మ అర్బన్ కాలనీలో గల శ్రీ లోకమాత పోచమ్మ గ్రామ దేవత దేవాలయం వద్ద బోరింగ్ పనిచేయకపోవడంతో భక్తులు, కాలనీవాసులు కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోనాల పండుగ సమీఎస్తున్న నేపథ్యంలో నీటి అవసరం పెరగనున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పద్మశాలి సేవా సంఘం సభ్యులు, సొసైటీ అధ్యక్షుడు స్వామి, కాలనీవాసులు, కలిసి సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. అందరి సహకారంతో బోరింగ్‌కు మరమ్మతులు చేపట్టి తిరిగి నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలను గుర్తించి కలిసికట్టుగా స్పందించిన ప్రతి ఒక్కరినీ స్థానికులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బోనాల ఉత్సవాలకు ముందు సమస్య పరిష్కారం కావడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఆదివాసి మహిళలపై అటవీ శాఖ అధికారుల దాడినీ ఖండించండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆళ్లపల్లి మండల కార్యదర్శి బట్టు సురేష్**



**ఆళ్లపల్లి.జూలై 19 ( తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మనీబోతుల గూడెంలో, అటవీ భూమి స్వాధీనం కోసం వెళ్లిన అధికారులకు, గిరిజనులకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. మహిళలు అని చూడకుండా అధికారులు వారిపై దాడి చేశారు పలువురికి గాయాలయ్యాయి. దీనిపై గిరిజన సంఘాలు భగ్గుమన్నాయి.. అటవీ శాఖ అధికారుల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయి ,ఈ తీరుపై ప్రభుత్వం చొరవ తీసుకొనీ,ఆదివాసి మహిళలపై దాడులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆళ్లపల్లి మండల కార్యదర్శి బట్టు సురేష్ అన్నారు .తరతరాలుగా అడవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు ఎలాంటి షరతులు లేకుండా పోడు పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆళ్లపల్లి మండల కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెస్సు గోపాల్,గోగ్గుల గాదేరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో "లండన్ కిడ్స్ స్కూల్" ప్రారంభం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 19:**

బాచుపల్లి సాయినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "లండన్ కిడ్స్ స్కూల్"ను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వాషర్‌మెన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా. దాసరిరాజు అజయ్ కుమార్ ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఈ విద్యాసంస్థ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "లండన్ కిడ్స్ స్కూల్"ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వాషర్‌మెన్



కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా. దాసరిరాజు అజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో ఈ పాఠశాల కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, నైపుణ్యాల పెంపుపై విద్యాసంస్థలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సాయినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన తరగతి గదులు, మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఆధునిక సౌకర్యాలతో విద్యాసంస్థను తీర్చిదిద్దిన యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి డివిజన్ అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, మహాదేవపురం అధ్యక్షుడు సిద్ధనోల సంజీవరెడ్డి, మల్లికార్జున్, ప్రవీణ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కూన శ్రీశైలం గౌడ్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 19:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. షాపూర్ నగర్‌లోని తన నివాసంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను ఆదివారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన స్థానికులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,



అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన వినతిపత్రాలను ఆయనకు అందజేసి, సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలువురు స్థానికులు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేసి, కార్యక్రమాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్

**-మద్యం మత్తులో 237 మంది పట్టుబడ్డారు...**

**తెలంగాణ పత్రిక, హైదరాబాద్, జూలై 19:**

మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వీకెండ్ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 237 మంది వాహనదారులు మద్యం మత్తులో పట్టుబడగా, వారిపై కేసులు నమోదు చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్--105 కింద కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. సైబరాబాద్ ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) జి. నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 237 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడగా, వారిపై కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిలో 205 మంది ద్విచక్ర వాహనదారులు, నలుగురు ఆటో డ్రైవర్లు, 28 మంది కార్ల డ్రైవర్లు ఉండగా, హెవీ వాహన డ్రైవర్లు ఎవరూ పట్టుబడలేదు.



పట్టుబడిన వారిపై నిర్వహించిన బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బీఏసీ) పరీక్షల్లో 219 మంది 36 నుంచి 200 మిల్లీగ్రాముల వరకు, ఐదుగురు 201 నుంచి 300 మిల్లీగ్రాముల వరకు, మరో 13 మంది 301 నుంచి 550 మిల్లీగ్రాముల వరకు ఆల్కహాల్ సేవించినట్లు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వీరందరినీ చట్టపరమైన చర్యల నిమిత్తం సంబంధిత కోర్టుల్లో హాజరుపరుస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనే కాకుండా ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై ప్రాణనష్టం సంభవిస్తే భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్--105 (హత్యతో సమానంకాని ప్రాణహానికి కారణం కావడం) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా, గత వారం జూలై 13 నుంచి 18వ తేదీ వరకు నమోదైన 309 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కోర్టులు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఐదుగురికి జరిమానాతో పాటు జైలు శిక్ష, ఒకరికి జరిమానాతో పాటు సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించగా, మరో 303 మందికి జరిమానా విధించినట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని, ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 19:**


ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ఉచిత వైద్య శిబిరాల ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 292వ డివిజన్‌లో నిర్వహించిన 51వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన, స్థానికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 292వ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్ జనప్రియ కాలనీ సమీపంలో ఆదివారం నిర్వహించిన 51వ ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రారంభించారు. శిబిరాన్ని సందర్శించిన ఆయన వైద్య సేవల నిర్వహణను పరిశీలించి, వైద్యులతో మాట్లాడి ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో



బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధులు ముదరకముందే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందే అవకాశం ఉంటుందని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. 292వ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్, జనప్రియ కాలనీ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఉచిత వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. శిబిరంలో వైద్యులు రోగులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, టీటీకే శ్రీను, బాబీ, నాగమణి, కిరణ్, సాధు యాదవ్, నర్సింహారెడ్డి, శివరెడ్డి, గజ, ఎస్ఆర్ నాయక్‌నగర్, జనప్రియ కాలనీ నివాసులు, టీమ్ బీకేఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే గిరిజన హక్కులకు రక్షణ






**-నరేంద్ర మోడీ పాలనలో గిరిజన హక్కులకు ప్రమాదం.**
**-రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుదాం.**
**-తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి భూక్యా వీరభద్రం.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 19

తెలంగాణ గిరిజన సమాఖ్య (టి జి ఎస్) రాష్ట్ర 3వ మహాసభలు పాల్వంచ పట్టణంలో ఆదివారం రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి భూక్యా వీరభద్రం సంఘీభావ సందేశం అందిస్తూ మాట్లాడారు. దేశవ్యాప్తంగా గిరిజనుల రాజ్యాంగ బద్ధమైన హక్కులు, అటవీ హక్కులు, భూమి హక్కులు, స్వయం పాలనా హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడులు కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. గిరిజనుల జీవనోపాధి, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు అన్ని గిరిజన సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూముల రక్షణ, విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహాలు, తాగునీరు, రోడ్లు తదితర మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. హామీలు అమలు కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మహాసభలకు సీపీఐ జాతీయ కార్యదర్శి, ఆదివాసీ మహాసభ ఇన్‌చార్జి డాక్టర్ అని రాజా, కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్, తెలంగాణ గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ నాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ నాయక్, బానోతు జగన్నాథం, బానోత్ రాంమూర్తి, అజ్మీరా హరి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో గిరిజనుల హక్కుల సాధన, సంక్షేమం, అభివృద్ధి కోసం ఐక్య పోరాటాలే మార్గమని మహాసభ లో భూక్యా వీరభద్రం పిలుపునిచ్చింది.





# లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో కిడ్నాపైన చిన్నారి

**-అమ్మకానికి ముందే రక్షించిన పోలీసులు**
**-అక్రమ దత్తత పేరుతో చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్**

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, జూలై 19:

లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో తల్లితో కలిసి నిద్రిస్తున్న మూడేళ్ల చిన్నారిని అపహరించి అక్రమ దత్తత పేరుతో విక్రయించేందుకు యత్నించిన ముఠాను సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. సాంకేతిక ఆధారాలు, శాస్త్రీయ దర్యాప్తుతో చిన్నారిని సురక్షితంగా రక్షించి, అక్రమ రవాణా ముఠాలో కీలక పాత్ర పోషించిన ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటనతో అక్రమ దత్తత పేరుతో సాగుతున్న చిన్నారుల అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. జూలై 16వ తేదీ తెల్లవారుజామున చందానగర్ పోలీసులకు అనంతపురం జిల్లా గుంతకల్‌కు చెందిన బడేటో గోవిందమ్మ ఫిర్యాదు చేసింది. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్--6 సమీపంలోని భవాని హోటల్ ఎదుట ఫుట్‌పాత్‌పై తన మూడేళ్ల కుమార్తె పుష్పరాణితో కలిసి నిద్రిస్తున్నట్లు తెలిపింది. తెల్లవారుజామున మేల్కొని చూసేసరికి చిన్నారి కనిపించకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 137(2)తో పాటు జువెనైల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్--84 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆర్సీ పురం ఏసీపీ చందు వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో చందానగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయ్, నార్సింగి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జి. రాజేష్, సీసీఎస్ సెర్లింగంపల్లి ఇన్‌స్పెక్టర్ భూపాల్ గౌడ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు సైబరాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టాయి.




సీసీటీవీ దృశ్యాలు, మొబైల్ సాంకేతిక సమాచారం, ఇతర శాస్త్రీయ ఆధారాలను విశ్లేషిస్తూ నిందితులను గుర్తించారు. దర్యాప్తులో వికారాబాద్ జిల్లా పరిగికి చెందిన కోతి శ్రీనివాస్ (36), బండ్లగూడకు చెందిన డోమ రామకృష్ణ (23), మహబూబ్‌నగర్ న్యూ ప్రేమ్‌నగర్‌కు చెందిన పాలది నవనీత (31) ఈ నేరానికి పాల్పడినట్లు తేలింది. నిందితులను అరెస్టు చేసి, చిన్నారిని సురక్షితంగా రక్షించారు. చిన్నారిని కొనుగోలుదారులకు అప్పగించేలోపే పోలీసులు దాడి చేసి ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. మహబూబ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌లో స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న నవనీతకు సంతానం లేని దంపతులతో పరిచయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆస్పత్రుల్లో గర్భిణులు, నవజాత శిశువుల వివరాలను సేకరించి, అక్రమ దత్తత పేరిట చిన్నారులను కొనుగోలు చేయాలనుకునే వారిని గుర్తిస్తూ మధ్యవర్తుల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు దర్యాప్తులో తేలింది. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను పక్కనపెట్టి అక్రమంగా చిన్నారులను అప్పగిస్తూ భారీ మొత్తంలో డబ్బు లావాదేవీలు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో కూడా రెండు అక్రమ దత్తత వ్యవహారాల్లో ఆమె పాత్ర ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సుమారు రెండు నెలల క్రితం రాణి అనే మహిళ అక్రమ మార్గంలో చిన్నారిని ఇప్పించాలని నవనీతను సంప్రదించిందని, దీంతో నవనీత కోతి శ్రీనివాస్‌ను సంప్రదించి డబ్బు కోసం చిన్నారిని అపహరించాలని సూచించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో జూలై 15 అర్ధరాత్రి శ్రీనివాస్, రామకృష్ణ మోటార్‌సైకిల్‌పై లింగంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకుని ఫుట్‌పాత్‌పై తల్లితో కలిసి నిద్రిస్తున్న చిన్నారి పుష్పరాణిని అపహరించి మహబూబ్‌నగర్‌కు తరలించారు. అక్కడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో కొనుగోలుదారులకు చిన్నారిని అప్పగించి డబ్బు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో పోలీసులు చాకచక్యంగా దాడి చేసి చిన్నారిని రక్షించి నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనతో అక్రమ దత్తత పేరుతో చిన్నారుల అక్రమ రవాణా చేస్తున్న వ్యవస్థీకృత ముఠా గుట్టురట్టైందని పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో ఇంకా ఎంతమంది సభ్యులు ఉన్నారు, గతంలో జరిగిన అక్రమ దత్తతలు, డబ్బు లావాదేవీలు, ఇతర కుట్రదారుల పాత్రపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు. చిన్నారిని క్షేమంగా రక్షించడంతో పాటు అక్రమ రవాణా ముఠాను ఛేదించిన చందానగర్, నార్సింగి, సీసీఎస్ సెర్లింగంపల్లి పోలీసు బృందాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అభినందించారు. చిన్నారుల అక్రమ రవాణా, అక్రమ దత్తతలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కామారెడ్డిలో పి వై ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా



కామారెడ్డి ,జులై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో పి వై ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో, తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారీ జాబ్ మేళా నిర్వహించారు. డాక్టర్ పైడి ఎల్లారెడ్డి సహకారంతో సుమారు 1500 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఈ మేళాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50కి పైగా ప్రముఖ పరిశ్రమలు పాల్గొన్నాయి, అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల ప్రతినిధులకు పైడి ఎల్లారెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పైడి ఎల్లారెడ్డి తో పాటు సాందీపని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ , హైమారెడ్డి , రాజదాస్ , తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధ్యక్షులు శ్రీకాంత్ గారు మరియు ట్రస్ట్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ చేనేత సంఘం చైర్మన్ లకు సన్మానం

కామారెడ్డి ,జులై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ నూతన సర్పంచ్ఐరన్ నర్సయ్య ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, చేనేత సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు స్థానిక ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆదివారం అసోసియే షన్ కార్యాలయంలో ఘనంగా శాలువా లతో సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకయ్య మాట్లాడుతూ తమ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన భవనం నిర్మాణానికి సహకరించి సౌకర్యాలు కల్పించాలని ఆయన నూతన సర్పంచ్ పాలకవర్గాన్ని కోరారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక వితరణ చేసిన గాయత్రి వైద్యశాల



తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 19

దమ్మపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,దమ్మపేట మండల కేంద్రానికి చెందిన గాయత్రీ వైద్యశాల బృందం ఆదివారం దహనసంస్కారల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. వైద్యశాల బృందం తెలిపిన వివరాల ప్రకారం పట్వారిగూడెం పిహెచ్ సి పరిదిలో ఆశావర్కర్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తూరు గ్రామానికి చెందిన కూరం శ్యామల అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందారు. వీరి కుటుంబ సబ్యులు నిరుపేదలు కావడంతో దహనసంస్కారాల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి మానవతా దృక్పథంతో దమ్మపేట కు చెందిన గాయత్రీ వైద్యశాల బృంధం ఆర్థికంగా సహకరించారు. వీరిలో వైద్యశాల యాజమాన్యం తో పాటుగా వైద్యులు పి.మౌనిక ,సాయికృష్ణ , ఉదయ్ భాస్కర్ లు ఉన్నారు.

## బిబిపేట పశు వైద్యశాల కు 17లక్షలు మంజూరు



కామారెడ్డి ,జూలై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి జిల్లాబీబీపేట్ సర్పంచ్ సాధ్విక సాయినాథ్ బీబీపేట్ మండలానికి రూ. 17.50 లక్షలతో నూతనంగా వెటర్నరీ ఆసుపత్రి ని మంజూరు చేయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా లెక్చరర్‌పై ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వేధింపులు

కామారెడ్డి ,జూలై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. అదే కళాశాలలో పనిచేసే మహిళా లెక్చరర్‌ను లైంగికంగా వేధించారంటూ ఆరోపణలు రావడంతో కళాశాలలో కలకలం రేగింది. సదరు హిళా లెక్చరర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ తనను వేధిస్తున్నాడంటూ జూలై 16న ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బోర్డు ఉన్నతాధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. అలాగే జిల్లా కేంద్రంలోని ఎస్పీ, కలెక్టర్ కార్యాలయంలోకౌన్సెలింగ్ సైతం ఇంటర్ బోర్డు అధికారులు ఏర్పాటుచేసినట్లు తెలిసింది. ఈ విషయం తెలియగానే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంటనే సెలవు పెట్టి వెళ్లిపోయినట్లు కళాశాల వర్గాలు చెబుతున్నాయి. బోర్డు అధికారులు ఈ ఘటనను జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ కూడా సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. వేధింపులపై పూర్తిస్థాయి విచారణ జరిపేందుకు ఇతర కళాశాలలకు చెందిన ఇద్దరు ప్రిన్సిపాళ్లు, ఒక లెక్చరర్‌తో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ కమిటీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌ను విచారించనుంది. ఈ విషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా 'తమకు ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు' అని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇన్‌ఛార్జి.

## బాన్సువాడలో ఘనంగా బోనాల వేడుకలు

-బోనం ఎత్తుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



కామారెడ్డి, జూలై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆషాఢ మాసం సందర్భంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ సంగమేశ్వర కాలనీలో ఉన్న శ్రీ జోడ్ కనకదుర్గా దేవి ఆలయంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో ఎమ్మెల్లే పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు.పోచారం శ్రీనివాస రెడ్డి స్వయంగా బోనం ఎత్తుకుని భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఆషాఢ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు సేవలు అందించడం అభినందనీయం :

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల - ప్రతినిధి, జూలై 19, తెలంగాణ పత్రిక

మునగాల మండలం నర్సింహాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కోదాడ పట్టణానికి చెందిన శ్రీలేఖ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన శ్రీలేఖ హాస్పిటల్ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయనమన్నారు. ప్రతి ఒక్క ప్రైవేటు హాస్పిటల్ వారు ఇలా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచితంగా పరీక్షలు



నిర్వహించి ఇలా ఉచితంగా మందులు పంపిణీ చేసి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దగ్గు జలుబు జ్వరం ఆయాసం ఊపిరితిత్తుల సమస్యలు గుండె సమస్యలు ఉన్నవారికి ఆస్పత్రి వైద్యులు డాక్టర్.మీసా రోహిత్ నిర్వహించారని, స్త్రీల ప్రత్యేక నిపుణురాలు డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఆధ్వర్యంలో మహిళలకు నెలసరి సమస్యలు కడుపునొప్పి గుండె, ఈసీజీ వివిధ రకాల పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మందికి పైగా ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారని, ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. తదుపరి డాక్టర్ దంపతులను పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి యాజమాన్యం, ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్ గ్రామ పెద్దలు రేవూరి బాబు, ఆస్పత్రి సిబ్బంది అశోక్ ,సలీమా వెంకటేష్, రాకేష్ , తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ నాయకులు

మంగపేట, జూలై 19: (తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం జబ్బోనిగూడెం గ్రామానికి చెందిన జబ్బ వెంకటేశ్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు జిల్లా నాయకుడు తాటి కృష్ణ నేతృత్వంలో నాయకులు వెంకటేశ్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మృతుడి భార్య చామంతికి బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తాటి



కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, సీనియర్ నాయకులు పప్పు వెంకటరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు, మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, సింగిల్ విండో డైరెక్టర్ సిద్ధం చెట్టి లక్ష్మణరావు, తెలంగాణ ఉద్యమకారుల మండల కన్వీనర్ గాదే శ్రీనివాసచారి, మంగపేట గ్రామ అధ్యక్షుడు నూనె లింగయ్య, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. కుర్బాన్ అలీతో పాటు జబ్బ నాగేశ్వరరావు, గుడిసేవ నాగేశ్వరరావు, ఎండీ అయుబ్ ఖాన్, మూగల రాము, జాడీ కృష్ణ, నూతి రాజశేఖర్, వల్లేపోగు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక పటంలో వెల్దుర్తికి స్థానం కల్పించే దిశగా అడుగులు







-వెల్దుర్తి చారిత్రక వైభవంపై ప్రత్యేక దృష్టి

-కాకతీయ శిలాతోరణం, విఠలేశ్వర ఆలయాన్ని పరిశీలించిన గుజరాత్ పర్యాటక శాఖ కన్సల్టెంట్ బృందం

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 19 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాచీన కాకతీయ కట్టడాలను శనివారం గుజరాత్ రాష్ట్ర పర్యాటక శాఖ కన్సల్టెంట్ అధికారుల బృందం పరిశీలించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఈ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయుల కాలం నాటి శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబించే కాకతీయ శిలాతోరణం, విఠలేశ్వర ఆలయం పద్మనాభ స్వామి ఆలయం,దీప స్తంభాలు, విజయ స్తూపం, శివాలయం భిన్నమైన నంది, నటరాజ విగ్రహాలుతో పాటు ఇతర ప్రాచీన కట్టడాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. కట్టడాల చారిత్రక విశిష్టత, నిర్మాణ శైలి, ప్రస్తుత పరిస్థితి, సంరక్షణ అవసరాలపై వివరాలు సేకరించారు. గుజరాత్ పర్యాటక శాఖ కన్సల్టెంట్ అధికారులు స్రవంతి గుప్తా, భువన్ సోమని మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి లోని ప్రాచీన వారసత్వ కట్టడాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కట్టడాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసే అవకాశాలపై సమగ్ర నివేదిక రూపొందించి సంబంధిత అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. వెల్దుర్తిలోని చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్, వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న బూడిదగడ్డ మహాంకాళి ఆలయం

-జూలై 29 నుంచి ఆగస్టు 2 వరకు బూడిదగడ్డ బోనాల జాతర వైభవంగా నిర్వహణ.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 19

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బూడిదగడ్డ బస్తీలో వెలసిన శ్రీశ్రీశ్రీ మహాంకాళి అమ్మవారి దేవాలయం, శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత భాగ్యేశ్వర స్వామి పంచాయతన క్షేత్రం, శ్రీ పోచమ్మ దేవి క్షేత్రపాలిక అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఆషాఢమాస బోనాల జాతరకు సర్వం సిద్ధమవుతోంది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, రంగురంగుల తోరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తూ ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది బోనాల మహోత్సవాలు జూలై 29, 2026 (బుధవారం) నుంచి ఆగస్టు 2, 2026 (ఆదివారం) వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరింది. ఆలయ చరిత్రలోకి వెళితే, 1963లో పాశి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయం స్థాపించబడింది. అనంతరం 1995 నుంచి శ్రీ నరేంద్ర భవాని స్వామి వారి ఉపాసనతో ఆలయం మరింత అభివృద్ధి చెంది భక్తుల విశ్వాసానికి నిలయంగా మారింది. కోరికలు తీర్చే కొంగుబంగారంగా అమ్మవారు భక్తుల ఆరాధన అందుకుంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.



ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాల జాతరను ఈసారి కూడా మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేపట్టింది. ఉత్సవాల విజయవంతానికి భక్తులు తమ శక్తి మేరకు ధన, ద్రవ్య, వస్తు రూపంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేసింది.

**ప్రధాన కార్యక్రమాలు**

జూలై 31 (శుక్రవారం) ఉదయం 10 గంటల నుంచి శ్రీ మహాంకాళి అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఆగస్టు 2 (ఆదివారం) మధ్యాహ్నం 1 గంటకు భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. బోనాల సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. భక్తులందరూ కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
సోమవారం
జూలై 20 2026
కరీంనగర్



## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా సురేష్, సాయికృష్ణలు ఎన్నిక

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 19

ఏటూరునాగారం మండల కేంద్రంలోని సీబీఎస్ బ్యాంకు ఫస్ట్ ఫ్లోర్ లో ఆదివారం ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ఫోటో గ్రాఫర్స్ సర్వ సభ్య సమావేశం అధ్యక్కుడు వాసుదేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాని ముఖ్య అథిదిగా ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడదాసు సునిల్ కుమార్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ వృత్తి నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరు సంఘం చేపట్టిన కార్యక్రమాలకు సహకరించాలన్నారు. అంతేకాకుండా నూతనంగా ఫోటో స్టూడియోలు పెట్టుకున్న వారు, ఔట్ డోర్ ఫోటో గ్రాఫర్లు ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘంలో శాశ్వత సభ్యత్వాలు, కుటుంబ భరోసా స్కీంలు తీసుకోవాలని కోరారు. శాశ్వత సభ్యత్వాల ద్వార సభ్యులకు కలిగే లబ్దీలను ఆయన వివరించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ఫోటో




గ్రాఫర్స్ నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా మడిగల సురేష్ (సాయిరాం స్టూడియో), కార్యదర్శిగా చిదురాల సాయికృష్ణ (సాయిక్రిష్ణ స్టూడియో)లను ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. కోషాధిరిగా గడదాసు వెంకటేశ్వర్లు (దేవా స్టూడియో), ఉపాధ్యక్షులుగా చిదురాల వాసుదేవ్ ( వెన్నెల స్టూడియో), సహాయ కార్యదర్శిగా పింగిళి లక్ష్మణ్ రెడ్డి (లక్కి ఫోటోగ్రాఫర్), ప్రచార కార్యదర్శిగా బండి రమేష్ (సదాశివ స్టూడియో), కార్యవర్గ సభ్యులుగా వంగరి రాజశేఖర్, మంచాల



నర్సింహారావు, అమరాజు రాజెంద్రప్రసాద్, బోడ సారయ్య, బూర వెంకటేశ్వర్లు, పెద్దబోయిన బాలకృష్ణలను ఎనుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శి, కోషాధికారులకు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం చంద్రశేఖర్, లొటపెటల సర్వేశ్వరరావు, చిదురాల గంగాధర్, చిదురాల శంకర్ భవాని, బట్టు గోపి, భూక్య రవింద్రనాధ్ ఠాగూర్, ఎర్రల్ల నాగరాజు, ప్రదీప్, గణేష్ లు పాల్గొన్నారు.

# శాకంబరి దేవిగా ఏడుపాయల వన దుర్గమ్మ





-ఆషాడ మాసం.. బోనాల సంబురం
-ఏడుపాయల వనంలో కిక్కిరిసిన భక్తజనం
-మంజీరా నది పాయలో భక్తుల పుణ్యస్నానాలు
-వన దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
-డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు,ఒడి బియ్యం సమర్పణ

పాపన్నపేట, జూలై 19:(తెలంగాణ పత్రిక )

మంజీరా నది ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రాంతం.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయం.. ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండరాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే అనుభూతి.. ఇది పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం సొంతం. ఆషాడ మాసం మొదటి ఆదివారం పురస్కరించుకొని వనదుర్గామాతను శాకంబరి దేవి రూపంలో విశేషంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరి దేవి రూపంలో అమ్మవారు శోభయామానంగా భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మంజీరా నదీ పాయలు. చెక్ డ్యామ్ లో పుణ్య స్నానాలు ఆచరించి వన దుర్గా దేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ల, మేళ తాళాలతో బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి.. అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగు పయనమయ్యారు.





# గంగనీళ్లతో గ్రామ దేవతలకు బోనాల పండుగ



-ముధోల్ లో ఘనంగా బోనాల పండుగ

ముధోల్:19జూలై(తెలంగాణ పత్రిక)

ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కృషి పాడిపంటలు పండాలని గ్రామ విడిసి ఆధ్వర్యంలో గంగ నీళ్లతో గ్రామ దేవతలకు పూజలను చేశారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల పండుగాను గ్రామస్తులు నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు పుగా వెళ్లారు. దగ్గులవ్వ, మహాలక్ష్మి,పోచమ్మ అమ్మ వార్ల కు విడిసి సభ్యులు గంగ నీళ్లను తీసుకువచ్చి గ్రామదేవతలకు జలాభిషే కం నిర్వహించి నైవేద్యాలు సమర్పించి, మేక ప్రతి ప్రాతమైన నైవేద్యాల ను చేసుకొని డప్పు వాయి ద్యాల మధ్య సామూహికం గా మహిళలు మంగళ హార తులతో దొంతులు,బోనాల ను నెత్తిన ఎత్తుకొని ఊరేగిం పోతుల ను బలి ఇచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపం టలు పుష్కలంగా పండాల ని గ్రామ దేవతలకు వేడుకు న్నారు. దీంతో బోనాల పం డుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెల కొంది.ప్రతి యేట ముధోల్ గ్రామ అభివృద్ధి ఆధ్వర్యం లో బోనాలను ఘనంగా జరుపుకుంటున్నట్లు వీడీసీ అధ్యక్షులు వరగంటి విట్టల్, సభ్యులు తెలిపారు.



## ఫుట్‌వేర్షాపును ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి, జూలై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని సుభాష్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ ఫుట్‌వేర్ షాపును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మంచి నాణ్యత కలిగిన పాదరక్షలను అందుబాటు ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. కష్టమర్ల సంతృప్తే వ్యాపార విజయానికి మూలం. నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడం ద్వారా మంచి పేరు సంపాదించుకోవాలి” అని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,డిసిసి జనరల్ సెక్రెటరీ,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జూలూరు సుధాకర్,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, జమీల్,చాట్ల వంశీ,పిడుగు సాయిబాబా, రంగ రమేష్ గౌడ్,యూత్ నాయకులు, శశి,మున్న అరుణ్, రాహుల్, చంద్రశేఖర్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే నా లక్ష్యం

-ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ముధోల్:19జూలై(తెలంగాణ పత్రిక)

ప్రజారోగ్యమే నా లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం బైంసా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామానికి నవనీత రామచందర్ కు మంజూరైన రూ .70 వేల చెక్కును ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ఆరోగ్యానికి పెద్ద పిట్ట వేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎం సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నట్లయితే మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మ స్వరూప్, బీజేవైఎం మండల అధ్యక్షులు సూర్యవంశీ శ్రీధర్ పటేల్, త రోడ మాజీ సర్పంచ్ రవికిరణ్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట



ముధోల్: 19జూలై(తెలంగాణ పత్రిక)

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చెప్పారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ముధోల్ మండలంలో ఇటీవలే అనారోగ్య సమస్యలతో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. నియోజకవర్గ ప్రజలు సీఎం సహాయనిది కోసం దరఖాస్తులు చేసుకున్న వెంటనే మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో పెండింగ్లో దరఖాస్తులను లేకుండా ఎప్పటికప్పుడు అందేలా చూస్తున్నానని అన్నారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఎడ్ బిడ్ తండా సర్పంచ్ ధూమ్ నాయక్ ,నాయకులు తాటివార్ రమేష్, తోపాటు తదితరు పాల్గొన్నారు.

# బహుజనుల బద్ధ శత్రువులు బిజెపి కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీలు

**-బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

కామారెడ్డి ,జూలై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బహుజనుల బద్ధ శత్రువు లు బిజెపి కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీ లు అని రానున్న ఎన్నికల్లో తెలంగాణ లో ఆ పార్టీ లని ఓడించాలని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలోఏర్పాటు చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సమావేశం కి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. రోడ్డు భవనాల అథితి గృహం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ముందుగా బహుజన పితామహులైన మహాత్మా పూలే , బాబాసీహేబ్ అంబేడ్కర్ మాన్యవర్ కాన్షీరామ్ ల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల (26న) ఇరవై ఆరు న కామారెడ్డి లో చత్రపతి సాహూజీ మహారాజ్ గారి రిజర్వేషన్ ల దివ్వనోత్సవ సభ కి వేలాది గా హజరు కావాలని యువత కు పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడ బహుజనుల వ్యతిరేక ప్రభుత్వాలే అని విమర్శించారు. ఇవి రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలు అని అన్నారు. దేశంలో బిసిలు అన్ని రంగాలలో వెనుకబడి పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి పార్టీ లే అని అన్నారు. నలభై మూడు ఏండ్లు బిసిలకు ఏ రంగంలో రిజర్వేషన్ లు అమలు కాక పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి లే అని అన్నారు. బీఎస్పీ పోరాటం వలన మాన్యవర్ కాన్షీరామ్ గారి పోరాటం వలన వి పి సింగ్ ప్రభుత్వం దిగివచ్చి ఇరవై ఏడు శాతం రిజర్వేషన్ లు అమలు చేసిందని అన్నారు. బిజెపి రాజ్యాంగం రద్దు చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని అన్నారు. రాజ్యాంగం రక్షణ కోసం ప్రజలందరు బహుజన్ సమాజ్ పార్టీ అధినాయకురాలు బెహన్ జీ కుమారి మాయావతి అనాయకత్వంలో తెలంగాణ లో బహుజన రాజ్యం ఏర్పాటు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ గైని గంగాధర్, పార్లమెంట్ ఇంచార్జి ఉబ్బిత్ వార్ రోహిదాస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గొల్ల సతీష్ , సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిఅశోక్, మెంబర్ బాసిగే ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్లు సాయి బాబు నారాయణ ఖేడ్ అసెంబ్లీ అధ్యక్షులు తుకారాం, ఉపాధ్యక్షులు కాషాయ్యా, జిల్లా కార్యదర్శి పరుశరామ్, అసెంబ్లీ ఇంచార్జి రాసిగొల్ల బాబు, ఎర్ర గోపాల్, అసెంబ్లీ అధ్యక్షులు బంగారి జైపాల్, ఉపాధ్యక్షులు షేరె అశోక్, కార్యదర్శి లాలు, కోశాధికారి ఎర్రోళ్ల ప్రేమ్ కుమార్, బేగరి గంగాధర్, గైని సాయిరాం, బాన్స్ వాడ అసెంబ్లీ ఇంచార్జి లు హిబ్రహీం, అక్కం శ్రవణ్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు అక్కం జగన్, ఉపాధ్యక్షులు ఆశగాళ్ల రవి, ప్రధాన కార్యదర్శి గుప్తా సుధీర్, కార్యదర్శి అహ్మద్, కోశాధికారి అక్కం బాలరాజ్, ఏడు అసెంబ్లీ ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ముంచిన హరీష్ రావు చేసేది" దొంగ యాత్ర"

**- అల్లీపూర్ పాదయాత్రకు రాకుండా పారిపోయిన హరీష్ రావు**
**- భూనిర్వసితుల ఉసురు తగిలి బిఆర్ఎస్ భూస్తాపీతమైంది.!**
**- దమ్ముంటే రంగానాయక సాగర్ కట్టపై బహిరంగ చర్చకు సిద్ధమా.?**
**- హరీష్ రావుకు ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ సవాల్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 19 (తెలంగాణ పత్రిక):

పది ఏండ్లు అధికారంలో వున్నప్పుడు రైతులను దోచుకొని దాచుకోవడానికే పరిమితమైన హరీష్ రావు, ఆయన అనుచరులు అధికారం కోల్పోయాక తమ ఉనికిని కాపాడుకోవడానికి రైతుల పై ముసలి కన్నీరు కారుస్తూ నీటి పేరుతో దొంగ యాత్రలు చేయడం సిగ్గుచేటని చిన్నకోడూరు ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం జరిగిన యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రైతులు, భూ నిర్వసితులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేసిన హరీష్ రావు... కనీసం కాలువలు తవ్వి చెరువు కుంటలు నింపి రైతుల పంట పొలాలకు నీళ్లు ఇవ్వకుండా హరీష్ రావ్ మోసం చేసాడన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో హరీష్ రావ్ తమ ఉనికిని కాపాడుకోవడానికి యాత్ర పేరుతో ఒక మనిషికి 500 రూపాయలు కిరాయి ఇచ్చి మరీ యాత్రలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గత మీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ నిర్వాసితులకు సరైన నష్టపరిహారం ఇవ్వక వారి ఉసురు తగిలి మీ పార్టీ భూస్థాపితం అయ్యిందన్నారు. దమ్ముంటే నిజమైన రైతులతో కలిసి నువ్వు నిర్మించిన మేడిగడ్డ నుండి పాదయాత్ర చేసి నువ్వు కట్టిన కాళేశ్వరం ఎలా కూలిందో చూపించి రైతులకు క్షమాపణలు చెప్పి అక్కడి నుండి రాగనాయక సాగర్ వరకు హరీష్ రావ్, అతని అనుచరులు ముక్కు నెలకు రాస్తే... అప్పుడు తెలంగాణ ప్రజలు క్షమిస్తారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా కన్వినర్ పొన్నాల రాజేష్ ఎస్సీ సెల్ మండల్ ప్రెసిడెంట్ కొమ్ము ప్రశాంత్. ఉపసర్పంచ్ కొలనుపాక శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ ఉడుత జయంత్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి చంద్రశేఖర్, గొట్టిపర్తి చందు, కాలువ జగన్. మంకాళి యాదగిరి, వడ్లూరి అశోక్. మందపల్లి శ్రీకాంత్, మెట్ల అజయ్, జక్కుల నాగరాజు, మీసం రాకేష్, నముండ్ల సంజీవ్, ఉడుత వేణు, పర్శరాములు, బోయిని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయం....అరుణోదయ నాగన్న జీవితం

**- సిద్దిపేటలో నాగన్న సంతాప సభ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 19 (తెలంగాణ పత్రిక):

ప్రజా గాయకుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగన్న జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో అరుణోదయ నాగన్న సంతాప సభను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సిద్దిపేట డివిజన్ కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి అరుణోదయ నాగన్న కుమారుడు అజయ్ మరియు ప్రముఖ, కవి గాయకులు యశ్ పాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.గోపాల సుదర్శనం హాజరై మాట్లాడుతూ అరుణోదయ నాగన్న జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం వెలుగులో సమసమాజం కోసం కృషి చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని జీవించాడని, కళ కళ కోసం కాదని ప్రజల కోసమని నమ్మి ఆచరించి చూపించాడని అన్నారు. తెలుగు నేల మీద పుట్టిన నాగన్న సామ్రాజ్యవాద వ్యతిరేక పాటలు మరియు సారా వ్యతిరేక ఉద్యమ పాటలను, రైతుల





సమస్యల పై ఎన్నో బుర్ర కథలు,నాటికలు రాసి రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రదర్శించాడని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం సాగిన మహోత్తర పోరాటంలో వేలాది వేదికల పై నాగన్న తెలంగాణ అస్థిత్వ గొంతుగా నిలిచి ఎన్నో కళారూపాలను,పాటలను రాసి పాడడని గుర్తు చేశారు. పాటను తాకట్టు పెట్టకుండా కడదాక పేద ప్రజల పక్షాన నిలిచాడన్నారు. ఎంతోమంది కవులను, కళాకారులను సమాజానికి అందించిన దార్శనికుడు నాగన్న అని తెలిపారు. ఆయన మార్గం నేటితరం కవులు,కళాకారులకు ఆదర్శప్రాయమని, ఆయన ఆలోచనలు ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో టిపీటీఎఫ్ రాష్ట్ర అదనపు అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి మరియు డప్పు బాబు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆస లక్ష్మణ్ మరియు కళాకారుడు మద్దెల నర్సింలు, తాళ్ళపల్లి యాదగిరి,పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రమేష్ , కళాకారులు రాంసాగర్ లక్ష్మణ్, చీకోడు నర్సింలు, ముక్కెర సంపత్,వల్లపు స్వామి,ఆస రామారావు, బిట్ల ఎల్లం,సిద్ధులు, కె.శివ కుమార్, రవి,పిల్లట్ల శ్యాం సురంపల్లి శేఖర్,రోమాల బాబు,పిన్నింటి రత్నం,టిపిటీఎఫ్ నాయకులు కనకయ్య,శ్రీనివాస్, సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మాన్వాడ గ్రామంలో ఘనంగా వారంసంత ప్రారంభం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా మాన్వాడ గ్రామంలో ఆదివారం రోజున వారంసంతను ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు నిత్యావసర వస్తువులు ఒకేచోట అందుబాటులోకి రావడంతో పాటు స్థానిక రైతులు, చిన్న వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ వారంసంతను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వారంసంతను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనగాం జితేందర్, వార్డు సభ్యురాలు జనగాం రమ, లక్ష్మణ్, బత్తిని శేఖర్, తాళ్లపెల్లి శ్రీకాంత్ గౌడ్, సాయి, కర్నే కనకయ్యతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యాపారులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్



మాట్లాడుతూ, గ్రామంలో వారంసంత ఏర్పాటు కావడం వల్ల ప్రజలు తమకు అవసరమైన వస్తువులను సులభంగా కొనుగోలు చేయడంతో పాటు స్థానిక రైతులు, వ్యాపారులకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని



పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు వారంసంత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొనడంతో వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 19 తెలంగాణ పత్రిక.



ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శంషాబాద్ ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గగన్ పహాడ్ ఫ్లైఓవర్ కింద బబ్లు చౌదరి(42) కార్మికుడు వెళు తుండగా వేగంగా లారీ ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనదారుడిపై నుండి లారీ వెళ్లడంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాల పాలయ్యాడు వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. లారీని నిర్లక్ష్యంగా నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## డప్పు మోతల మధ్య కప్పతల్లి ఊరేగింపు.. వర్షం రావాలని రహీంఖాన్‌పేట గ్రామస్తుల ప్రార్థన



ఇల్లంతకుంట, జూలై 19, తెలంగాణ పత్రిక

వర్షాభావంతో పంటలు ఎండిపోతున్న తరుణంలో ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామంలో గ్రామస్తులు కప్పతల్లి వేడుకను నిర్వహించారు. డప్పు సప్పులతో గ్రామమంతా సందడి నెలకొంది. మహిళలు, పిల్లలు రోకలికి కప్పను కట్టి ఇంటింటికి తిరిగారు. కప్పను ఎత్తుకున్న వారిపై ఇంటి యజమానులు నీళ్లు పోయడం జరిగింది. వర్షాలు సరిగా కురవడం లేదు. పంటలన్నీ ఎండిపోతున్నాయి. కప్పతల్లిని మొక్కుకుంటే వర్షాలు వస్తాయని పెద్దలు చెప్పారు" అని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**-గుర్తుతెలియని వ్యక్తిని ఢీ కొన్న గుర్తు తెలియని వాహనం.**
**-శంషాబాద్ గండిగూడ వద్ద ఘటన.**
**-ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి**

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 19 తెలంగాణ పత్రిక.



జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలవడంతో స్థానికులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. శంషాబాద్ రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని ఆ వ్యక్తిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన వ్యక్తి శనివారం నాడు రాత్రి 8 గంటల సమయంలో రోడ్డు ప్రక్క నుండి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించి చూడగా ఆ వ్యక్తి 40 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉన్నాడు. బ్లాక్ కలర్ టీ షర్ట్ యాష్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు.ముఖంపై గడ్డం ఉన్నట్లు తెలిపారు.ఆ వ్యక్తిని చూస్తే కూలి విధంగా ఉన్నట్లు అతడు హిందీ భాష మాట్లాడుతున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్


పాపన్నపేట, జూలై 19 :(తెలంగాణ పత్రిక)



మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆదివారం సిబ్బందితో కలిసి వెళ్లి చూడగా ఇసుక లోడ్ కలిగిన 3ట్రాక్టర్లు, ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన మరో 6ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# కొత్తగూడెం--పాల్వంచ అభివృద్ధికి రూ.15 కోట్ల పనులకు శ్రీకారం

**కొత్తగూడెం, జూలై 19 (తెలంగాణ పత్రిక):**
కొత్తగూడెం--పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.14 కోట్లతో దమ్మపేట--పాల్వంచ ప్రధాన రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, మరో రూ.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్, డివైడర్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత



ఇస్తోందన్నారు. దమ్మపేట--పాల్వంచ రహదారి విస్తరణతో ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని, పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
పాల్వంచ ప్రాంతంలో భూ సమస్యలు, రిజిస్ట్రేషన్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జీవో--76 అంశంపై కూడా ప్రభుత్వం త్వరలో స్పష్టత ఇస్తుందని తెలిపారు. పాల్వంచలో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, కొత్తగూడెం సమీపంలో విమానాశయం ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గంట గంటకు నివేదికల పేరుతో కార్మికులను వేధించడం మానుకోవాలి: సీఐటీయూ


**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 19 (తెలంగాణ పత్రిక):**
సింగరేణిలో వర్క్ స్టడీ పేరుతో ప్రతి గంటకు చేసిన పనిపై నివేదిక ఇవ్వాలని కార్మికులను వేధించడం వెంటనే నిలిపివేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు డిమాండ్ చేశారు.దఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రతి విభాగంలో అధికారుల పర్యవేక్షణలో ఉద్యోగులు విధులు నిర్వహించే విధానం కొనసాగిందని, ఇప్పుడు గంట గంటకు నివేదికలు సమర్పించాలని ఆదేశించడం వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. పని చేయడంకంటే నివేదికలు తయారు చేయడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని, దీనివల్ల సంస్థకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. సింగరేణిలో



క్లరికల్, జూనియర్ అసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా, తాత్కాలిక బదిలీ ఉద్యోగులు, జనరల్ అసిస్టెంట్లతో పనులు చేయించడం సరికాదన్నారు. రెండు సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ ఇచ్చి నిర్వహించిన అంతర్గత పరీక్షల ద్వారా అర్హులైన వారిని వెంటనే నియమించాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి వ్యాప్తంగా అనేక విభాగాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికులకు అవసరమైన సేవలు, సమాచారం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంస్థలో పని సంస్కృతి మెరుగుపడాలంటే ముందుగా ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సిబ్బంది కొరతను తీర్చాలని, కార్మికులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం మానుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని మంద నరసింహారావు డిమాండ్ చేశారు.

# టిఆర్ఎస్ నాయకుడు జగదీష్ మనుమరాలి అన్నప్రాసనకి హాజరైన..
# పార్టీ నేతలు గట్టు కరుణ, కిషన్ నాయక్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 20 తెలంగాణ పత్రిక**
తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ మనుమరాలి శ్రేష్ట అన్నప్రాసన మహోత్సవ కార్యక్రమం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఇందిరానగర్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, రాష్ట్ర నాయకులు బానోతు కిషన్ నాయక్ పాల్గొని చిన్నారి శ్రేష్టకి పాయసం తినిపించి ఆశీర్వదించారు. కొద్దిసేపు తమ చేతుల్లోకి తీసుకొని ఎత్తుకొని ఆడిస్తూ, భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దీవించారు.



అంతకముందు చిన్నారి ఆకాంక్షను పరీక్షించే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారి బోర్ల పడుకొని పాకుతూ కరెన్సీని పట్టుకోవడంతో అక్కడున్న బంధువులంతా ఆనందంతో కేరింతలు కొట్టారు డబ్బు సంపాదించే ధనలక్ష్మి అంటూ, ఆనందించారు. అంతోని సురేష్, స్నేహ సాహితి దంపతుల కుమార్తె అయిన శ్రేష్ట అన్నప్రాసన వేడుక బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో తాతయ్యలు గౌరవరపు జగదీష్, దాకూరి బంగారి, దాకూరి శ్రీనివాస్, పొట్టేటి మధుబాబు, అంతోని వెంకటేశ్వర్లు, అంతోని లక్ష్మీనారాయణ, కర్నే రామారావు, రమేష్, రత్నం దాకూరి వెంకయ్య, అమ్మమ్మలు, నాయనమ్మలు సునీత, జ్యోతి, కరుణ, అనిత, విజయ, కమల, ఈషా, సుగుణమ్మ, హైమావతి, లక్ష్మీబాయి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికీ అదే గతి తప్పదు : డాక్టర్ చీమ శ్రీనివాస్

- ఎల్లంపేట పురపాలక సంఘం అధ్యక్షుడిగా బ్రాహ్మండ్లపల్లి సుదర్శన్
- కేకే కమిటీ పేరుతో కాలయాపన వద్దు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 20% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- కేసీఆర్ సర్కార్‌ను ముంచింది ఉద్యమకారుల శాపమే
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కమిటీ నియామకం



**మేడ్చల్, జూన్ 19 తెలంగాణ పత్రిక :**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను ధారబోసిన ఉద్యమకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించవద్దని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని ఒక ఫామ్ హౌస్‌లో తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా, సత్వరమే అర్హులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో 20% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే :**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అన్ని పార్టీల్లోనూ దశాబ్దాలుగా శ్రమించిన ఉద్యమకారులకు సరైన గుర్తింపు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ రాజకీయ పార్టీలు ఈ డిమాండ్‌ను పక్కనబెడితే, ఉద్యమకారులంతా ఏకతాటిపైకి వచ్చి రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా (ఇండిపెండెంట్లుగా) బరిలోకి దిగుతామని ఆయన హెచ్చరించారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోనూ ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలి. రాష్ట్రం కోసం సర్వస్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు.

**కేసీఆర్ సర్కార్ కు పట్టిన గతే పడుతుంది..:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా తీవ్ర విమర్శలు చేశారు. "కేసీఆర్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకునే నాడు ఉద్యమించాం, ఆయన వల్లే రాష్ట్రం వచ్చిందన్న మాట నిజమే. కానీ, అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు. ఆ పాపమే వారిని ఈ రోజు అధికారానికి దూరం చేసింది" అని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు పునరావృతం చేయకుండా, ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారుల సంక్షేమానికి తక్షణమే నిధులు, పథకాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలో పేతానికి ఎల్లంపేట పురపాలక సంఘం అధ్యక్షుడిగా బ్రాహ్మండ్లపల్లి సుదర్శన్, నియోజకవర్గ ఉపాధ్యక్షు డిగా పీట్ల సాయిలుకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు సత్తి రెడ్డి, తలారి అశోక్ ముదిరాజ్, జక్కుల కుమార్, రాంచందర్, యాదయ్య, బాలరాజు, బిక్షపతి, చందర్, కురకుల మహేష్, తలారి ప్రభాకర్, ఎండీ రఫీక్, జి.అశోక్, సాయిబాబు, టీ లక్ష్మణ్, రెడ్డి నాయక్, లింగం గౌడ్, మీట్యా నాయక్, భాస్కర్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన సంచార ముస్లింలు



**కామారెడ్డి ,జూలై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
ఆదివారంహైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో తెలంగాణ సంచార ముస్లిం తీగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సైదా ఖాన్ వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సంచార ముస్లిం తీగల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, విద్య, ఉపాధి, నివాసం మరియు ఇతర సామాజిక-ఆర్థిక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తో సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలను పూర్తిగా విన్న షబ్బీర్ అలీ సంబంధిత శాఖల అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిసమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంచార ముస్లిం తీగల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూలంగా ఉంటుందని, వారి అభ్యున్నతికి అవసరమైన సహకారం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

# మణుగూరు ఘటనపై నిష్పక్షపాత విచారణకు అటవీ శాఖ ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 19 (తెలంగాణ పత్రిక):**
మణుగూరు అటవీ డివిజన్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఘటనపై అటవీ శాఖ నిష్పక్షపాత విచారణకు ఆదేశాలు జారీ చేసింది. జూలై 17న మొక్కల పెంపకం, అటవీ భూమి పరిరక్షణ పనుల సందర్భంగా జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో శాఖ తీవ్రంగా స్పందించింది. ఘటనలో మహిళతో తోపులాటకు పాల్పడినట్లు వీడియోలో కనిపించిన ఫారెస్ట్ బీట్ అధికారిని విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేసినట్లు జిల్లా అటవీ అధికారి తెలిపారు. ఈ ఘటనపై కిన్నెరసాని అటవీ డివిజనల్ అధికారి అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సంఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు, వైద్య నివేదికలు, అధికారిక రికార్డులను భద్రపరచి విచారణ కమిటీకి అందజేస్తున్నామని, పోలీసు శాఖతో పాటు సంబంధిత అధికారులకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. విచారణలో దుర్వ్యవహారం, నిర్లక్ష్యం లేదా అవసరానికి మించిన బలప్రయోగం జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఘటనను రెండు వర్గాలు లేదా సమాజాల మధ్య వివాదంగా చూడరాదని, ప్రభుత్వ అటవీ భూముల పరిరక్షణ శాఖ చట్టబద్ధమైన బాధ్యత అని అటవీ శాఖ తెలిపింది. అదే సమయంలో మహిళల గౌరవం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి క్షేత్రస్థాయి కార్యక్రమాలను పోలీసుల సమన్వయం, మహిళా సిబ్బంది నియామకం, నిరంతర వీడియో రికార్డింగ్‌తో నిర్వహిస్తామని వెల్లడించింది. పూర్తి విచారణకు ముందు అసంపూర్ణ వీడియోల ఆధారంగా ఎలాంటి నిర్ణయాలకు రావద్దని ప్రజలు, మీడియాకు అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది.

## వర్షాలు కురియాలి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

-వర్షాల కోసం ధర్మపురి క్షేత్రంలో వరుణ యాగం
-ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి

**(తెలంగాణ పత్రిక):జులై 19 ధర్మపురి :**



రాష్ట్రంలో వర్షాభావ నేపథ్యంలో వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వరుణ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురియాలని ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా ధర్మపురి క్షేత్రంలో వర్షాల కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన ఆలయ సిబ్బందికి అర్చకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో బి.ఎల్.ఓల నిబద్ధత వెలకట్టలేనిది

-జాలిముడిలో ఎస్.ఐ.ఆర్ సర్వే 100 శాతం పూర్తి
-బి.ఎల్.ఓను సత్కరించిన సర్పంచ్ శిలం కోటేశ్వరి కృష్ణారెడ్డి దంపతులు



మధిర, తెలంగాణ పత్రిక; జూలై 19:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్.ఐ.ఆర్ (సర్ ) కార్యక్రమం మధిర మండలం జాలముడి గ్రామంలో వంద శాతం లక్ష్యంతో,అత్యంత పారదర్శకంగా పూర్తయింది.ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ)జిల్లెల్ల వెంకమ్మ కృషిని గ్రామ సర్పంచ్ శీలం కోటేశ్వరి-కృష్ణారెడ్డి దంపతులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్లకు,ఎన్నికల సంఘానికి వారధిగా ఉంటూ,నిర్దేశించిన గడువులోగా బాధ్యతాయుతంగా సర్వేను పూర్తి చేయడంలో బి.ఎల్.ఓ చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు.ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో బి.ఎల్.ఓల నిబద్ధత వెలకట్టలేనిదని వారు ప్రశంసించారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని, సర్పంచ్ దంపతులు బి.ఎల్.ఓను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్..మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీకి కేంద్రం నిర్ణయం



తెలంగాణ పత్రిక; జూలై 19

దేశంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని అంచనా వేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఆహార భద్రత దృష్ట్యా అర్హులైన రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఈ నిర్ణయం ప్రకారం ఆగస్టు,సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నారు.దీనికి సంబంధించిన మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించింది.కేంద్ర ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖలు పంపిణీ ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నాయి. తెలంగాణలో కూడా ఆగస్టు 1 నుంచి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫెయిర్ ప్రైస్ దుకాణాల ద్వారా సకాలంలో బియ్యం అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార ధాన్యాల లభ్యతకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితుల్లో పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది.రేషన్ దుకాణాల నిర్వాహకులు బియ్యం నిల్వలు, పంపిణీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, లబ్ధిదారులు నిర్ణీత తేదీల్లో తమ రేషన్‌ను తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది.అయితే,రాష్ట్రాల వారీగా పంపిణీ విధానం, పరిమాణంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.దీంతో లక్షలాది రేషన్ కార్డుదారులు ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందనున్నారు.

# ఆరునెలల్లోనే 554 మంది భర్తలహత్యలుఆత్మహత్యలతో సంచలనం

-తాజాగా గురుగ్రామ్‌కు చెందిన ఏకం న్యాయ్.
-ఫౌండేషన్ విడుదల
-సగటున ప్రతిరోజూ ఇద్దరు భర్తలు హత్య ఒకరికంటే ఎక్కువమంది ఆత్మహత్య
-ప్రతిరోజు భర్తల హత్యలు, ఆత్మహత్యల నమోదు
-ఏపీలోనేఅత్యధికహత్యలు
-వివాహేతర సంబంధాలు, కుటుంబ విభేదాలే ప్రధాన కారణాలు
-వైవాహికజీవితంలోపెరుగు తున్నవివాదాలుపరిష్కార చర్యలవసరం.





జూన్ 19 తెలంగాణ పత్రిక :

దేశంలో ఆరునెలల్లో 554 మంది భర్తలు హత్యలు, ఆత్మహత్యల తో మృతి చెందినట్లు ఏకం న్యాయ్ ఫౌండేషన్ నివేదిక వెల్లడించింది. వివాహేతర సంబంధాలు, కుటుంబ విభేదాలే ప్రధాన కారణాలుగా పేర్కొంది. దేశంలో ఆరు నెలల్లోనే ఏకంగా 554 మంది భర్తలు హత్యలతోఆత్మహత్యలతో ప్రాణాలు కోల్పోయినట్లుగా వెల్లడైన నివేదిక సంచలనంగా మారింది. దేశవ్యాప్తంగా భర్తల మరణాలకు సంబంధించిన ఆందోళనకర గణాంకాలను తాజాగా గురుగ్రామ్‌కు చెందిన ఏకం న్యాయ్ ఫౌండేషన్ విడుదల చేసింది. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం 2026 జనవరి నుంచి జులై 14 వరకు దేశంలో మొత్తం 554 మంది భర్తలు హత్యలు లేదా ఆత్మహత్యల కారణంగా ప్రాణాలు కోల్పోయినట్లువెల్లడించింది ప్రస్తుతం ఈ నివేదికలో వెల్లడైన వివరాలు సోషల్ మీడియా లో హాట్ టాపిక్‌గా మారాయి

**సగటున ప్రతిరోజూ ఇద్దరు భర్తలు హత్య ఒకరికంటే ఎక్కువమంది ఆత్మహత్య**

దేశంలో ప్రతిరోజూ సగటున ఇద్దరు భర్తలు హత్యకు గురవుతుండగా, ఒకరి కంటే ఎక్కువ మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు
ఏకం న్యాయ్ ఫౌండేషన్ వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం ఆరునెలల్లో మృతిచెందిన భర్తల మొత్తం మరణాల్లో 322 మంది భర్తలు తమ భార్యలు లేదా వారి ప్రియుల చేతిలో హత్యకు గురైనట్లు పేర్కొంది. మరోవైపు భర్తల హత్యలకు ప్రధాన కారణం వివాహేతర సంబంధాలేనని ఈ నివేదిక గుర్తించింది. నమోదు చేసిన 322 హత్య కేసుల్లో 194 (సుమారు 60.2 శాతం) ఘటనలకు ఇదే కారణమని తేలింది. వివాహేతర సంబంధాన్ని భర్తలు వ్యతిరేకించినప్పుడు లేదా అడ్డుకున్నందుకు భార్యలు తమ ప్రియులతో కలిసి భర్తలను చంపడానికి కుట్ర పన్నిన ఆరోపణలు అనేక కేసుల్లో ఉన్నాయని ఆ ఫౌండేషన్ తెలిపింది. మరో 232 మంది వైవాహిక విభేదాలు, గృహహింస, మానసిక ఒత్తిడి, కుటుంబ కలహాలు వంటి కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించింది. వీటిలో 104 కేసులు (44.83 శాతం) దీర్ఘకాలిక గృహ వివాదాలే ప్రధాన కారణమని గుర్తించింది. మరో 57 కేసులు (24.57 శాతం) భార్యలు లేదా అత్తమామల వేధింపుల ఆరోపణలు కారణమని ఆరోపించింది. 29 కేసులు (12.5 శాతం) వివాహేతర సంబంధాలతో ముడిపడి ఉన్నట్లు పేర్కొంది. ఇక భర్తల ఆత్మహత్య కేసులలో అనేక మంది బాధితులు వివరణాత్మక సూసైడ్ నోట్లు లేదా వీడియోలు రికార్డ్ చేశారని ఈ నివేదిక పేర్కొంది. దీర్ఘకాలిక వేధింపులు, గృహ హింస, తప్పుడు క్రిమినల్ కేసులు, తమ పిల్లలను కలుసుకోనివ్వక పోవడం లేదా నిరంతర మానసిక క్రూరత్వం వంటి కారణాల వల్ల భర్తలు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వివరించింది. కుటుంబ వ్యవస్థలో పెరుగుతున్న విభేదాలు, దాంపత్య జీవితంలో ఏర్పడుతున్న సమస్యలు కొంతమంది పురుషులను తీవ్ర నిర్ణయాలకు దారితీస్తున్నాయని ఏకం న్యాయ్ ఫౌండేషన్ నివేదిక అభిప్రాయపడింది.

**ప్రతిరోజు భర్తల హత్యలు, ఆత్మహత్యల నమోదు ఏపీలోనేఅత్యధికహత్యలు**

ఈ నివేదిక ప్రకారం గత ఆరు నెలల్లో ఉత్తర ప్రదేశ్‌లో అత్యధికంగా 93 మంది భర్తల హత్యలు, 103 మంది భర్తల ఆత్మహత్యలు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మహారాష్ట్ర, హర్యానా, బీహార్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు కూడా అధిక సంఖ్యలో నమోదైన కేసుల జాబితాలో ఉన్నాయి. ఈ సంవత్సరం నమోదైన అత్యంత దారుణమైన 25 కేసులను ఫౌండేషన్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. వీటిలో భర్తల తల నరకడం,శరీరాన్ని ముక్కలుగా నరకడం, విషప్రయోగం, ఇంటి నేల కింద పాతిపెట్టడం, సజీవంగా దహనం చేయడం, లోతైన లోయల్లోకి తోసేయడం, భార్యలు లేదా వారి ప్రియుల కుట్రలతో హత్యలు చేయడం వంటి ఘటనలు ఉన్నాయని తెలిపింది అయితే ఈ గణాంకాలు ప్రభుత్వ అధికారిక నేర గణాంకాలు కావని, 2026 జనవరి నుంచి జులై 14 వరకు దేశవ్యాప్తంగా వివిధ మీడియా సంస్థల్లో ప్రచురితమైన వార్తలను సేకరించి, విశ్లేషించి ఈ నివేదికను రూపొందించినట్లు ఏకం న్యాయ్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. అందువల్ల ఈ సంఖ్యలను అధికారిక నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలుగా పరిగణించరాదని కూడా తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కేతన్ అగర్వాల్ హత్య కేసును ఏకం న్యాయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు దీపికా నారాయణ్ భరద్వాజ్ ప్రధానంగా ప్రస్తావించారు. అతడి కాబోయే భార్య సియా గోయల్, ఆమె ప్రియుడు చేతన్ కలసి లోయలోకి తోసి హత్య చేయడం వంటి దారుణాలు దేశంలో ప్రతిరోజూ నమోదవుతున్నాయని తెలిపారు. అయితే భర్తల హత్యలు, గృహ హింసకు గురైన పురుష బాధితుల కోసం అధికారిక నేర గణాంకాలలో ప్రత్యేక వర్గీకరణ లేకపోవడం వల్ల ఈ సమస్య వాస్తవ తీవ్రతను అంచనా వేయడం కష్టమవుతోందని ఆమె అన్నారు.

**వైవాహిక జీవితంలో పెరుగుతున్న వివాదాలు పరిష్కార చర్యలవసరం**

వైవాహిక జీవితంలో పెరుగుతున్న వివాదాలు, మానసిక ఒత్తిడి, గృహహింస వంటి అంశాలపై సమాజం, కుటుంబాలు, సంబంధిత సంస్థలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి ఘటనలను తగ్గించేందుకు కౌన్సెలింగ్, చట్టపరమైన అవగాహన, మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో అవసరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రియుడి కోసం భర్తను చంపిన భార్య ఘటన తాజాగా వెలుగులోకి?**

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లా హస్తినాపురంలో ప్రియుడి కోసం భర్తను చంపిన భార్య ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. స్కూల్ నిర్వాహకుడు అతుల్ పవార్ (35) మృతి వెనుక అతని భార్య దామిని కుట్ర ఉందని పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితురాలు తన ప్రియుడు, స్కూల్ డ్రైవర్ తుషార్‌తో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడింది. ప్రియుడి తుషార్‌తో కలిసి విషసర్పంతో భర్తను కాటేయించి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో పామును సమకూర్చిన సోను, మరో నిందితుడు ఉమంగ్‌ను కూడా అదుపులోకితీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, 2019లో ప్రేమ వివాహం చేసుకున్న అతుల్, దామిని దంపతులు కృష్ణా కిడ్స్ పబ్లిక్ స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. అయితే అతుల్ పేరుపై ఉన్న రూ. 20 లక్షల బీమా సొమ్మును కాజేయాలని, ప్రియుడితో కలిసి జీవించాలని దామిని పథకం పన్నింది. ఇందులో భాగంగా అతుల్ తాగే పాలల్లో నిద్రమాత్రలు కలిపి, అతను గాఢనిద్రలో ఉన్నప్పుడు గదిలోకి విషపూరితమైన పామును వదిలారు. ఆ పాము కాటుకు అతుల్ మరణించాడు.

**సందేహం రాకుండా భర్త పాముకాటుకుగురయ్యాడని నాటకం**

సందేహం రాకుండా ఉండేందుకు భర్త పాము కాటుకు గురయ్యాడని ఆమె నాటకం ఆడింది. అయితే ఘటనా స్థలంలోని పరిస్థితులపై అనుమానం వచ్చిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, కాల్ డేటాను విశ్లేషించగా అసలు నిజం బయటపడింది. నిందితుల ఫోన్లలో పాము ఫొటోలు లభ్యమయ్యాయి. తాము పామును కొనుగోలు చేసినట్లు డ్రైవర్ తుషార్ అంగీకరించాడు. 20 రోజుల క్రితం కూడా కారుతో ఢీకొట్టి అతుల్‌ను చంపేందుకు ప్రయత్నించినట్లుగా కూడా విచారణలో వెల్లడైంది.

ఈ సంచలన ఘటనపై పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచేందుకు చర్యలు చేపట్టారు.

# విద్యా ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

-మధిర కు ఇంజనీరింగ్ కాలేజ్ ఒక వరం..
-ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు జీవోను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..
-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



మధిర, తెలంగాణ పత్రిక; జూలై 19:

సమాజ అభివృద్ధిలో కీలక భాగం అయిన విద్య అన్ని వర్గాల ప్రజలకు అందాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ ఎంత అవసరమో అనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయటం మధిర ప్రాంతానికి ఒక వరం లాంటిదని అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విద్యాప్రదాతాగా కొనియాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల అధ్యక్షులు పారుపల్లి విజయ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కోన దని కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చావా రామకృష్ణ , రంగా హనుమంతరావు జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు తదితరులు మాట్లాడుతూ మధిర ప్రాంతానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఎంతో అవసరమని పేద బడుగు బలహీన వర్గాలకు ఇది ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ప్రాంత అభివృద్ధికి ఇప్పటికే వందల కోట్ల రూపాయలు కేటాయించి సాగు, త్రాగునీరు విద్య వైద్యం ఆరోగ్యం అనేక అంశాలపై దృష్టి పెట్టారు దానిలో భాగంగానే మధిర కి ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయించడం ఎంతో గొప్ప విషయం అని ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయటంలో విద్యా ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయటం పట్ల ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు జీవో పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, ఎర్రిపాలెం నాయకులు మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు, తన్నీరు రామకృష్ణ ,రంగా శీను ,చింతకాని మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలలో నెలకొన్న సమస్యలపై ఉమ్మడి జిల్లా సమీక్షలో చర్చించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

తెలంగాణ పత్రిక; జూలై 19 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల సమీక్షలో చర్చించి పరిష్కార మార్గాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. హైదరాబాద్ నుండి ఉన్నతాధి కారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయ రంగంతో పాటు త్రాగునీరు,వాతావరణం,ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.ఈ క్రమంలో రాబోవు రోజులలో త్రాగునీరు, ప్రత్యామ్నాయ,ఆరుతడి పంటల సాగు,విద్యుత్ సరఫరా,పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు.వరి సాగుకు బదులుగా



ఆదాయాన్ని పెంపొందించే ఆరుతడి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని,ఆ దిశగా చేపట్టవలసిన చర్యలపై సమీక్షలో చర్చించాలని తెలిపారు.ప్రజారోగ్య రక్షణలో భాగంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ,ప్రజలకు అందించవలసిన వైద్య సేవలపై సమీక్షించాలని తెలిపారు.రిజర్వాయర్లు నీటి నిల్వ,సమగ్ర సరఫరా అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమగ్ర ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతూ. ..ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఈ నెల 20న ఉట్నూర్ లోని పి.ఏం.ఆర్.సి.సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా మంత్రి,రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా తాజా ప్రగతి నివేదికలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేసి,పూర్తి సమాచారంతో సమర్పించాలని తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఏర్పడనున్న పరిస్థితులపై సమీక్ష సమావేశంలో చర్చించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవలసిన చర్యలపై కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్,ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



-వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం

-ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం

-రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక స్వామి

తెలంగాణ పత్రిక; జూలై 19 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందామని,రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో వరి మినహా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.ఆదివారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్ తివారి,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు 40 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయిందని,రాబోవు 3 నెలల లో కూడా ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని,ఇది ఒక ప్రకృతి విపత్తు లాంటిదని తెలిపారు. సాగునీరు,త్రాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని,ఈ కారణంగా ఈసారి నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని,ఒకే నిర్ణయంతో ఈ సీజన్ లో వరి సాగు చేయవద్దని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావంతో రాబోవు ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్ నెలలో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని,నవంబర్ నెలలో వర్షం కురిసే అవకాశం ఉన్నా పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని, అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.మండలాలు,గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,వరి సాగు కారణంగా నష్టం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు.జూన్ మాసంలో రైతు భరోసా అందించడం జరిగిందని,రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆదాయం వచ్చే పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు.

**చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం**

చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కొత్తగూడెం జంక్షన్ నుండి రావిచెట్టు పెద్ద చెరువు)జంక్షన్ వరకు 1 కోటి 40 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో నిర్మించిన బైపాస్ సి.సి.రోడ్డును జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్,చైర్ పర్సన్,మార్కెట్ కమిటీ చైర్మన్ లతో కలిసి రాష్ట్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, మురుగునీటి వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.పనులు ఉన్న ప్రాంతాలలో పనులను గుర్తించి, మంజూరు చేసి, పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రహదారి విస్తరణ పనులకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమని,పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.6 కోట్ల 50 లక్షల రూపాయల పుష్కరాల నిధులు మంజూరు చేసి రహదారి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.1 కోటి 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో 20 షాపులను నిర్మించి నిరుపేద అర్హులైన వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని,రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన నిజమైన వ్యాపారస్తులకు 50 మందికి షాపులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పట్టణంలోని శివాలయం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది చెన్నూర్ పట్టణానికి బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని వార్డులలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు.సంక్షేమ సతి గృహాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బైపాస్ రోడ్డు నిర్మాణంతో చెన్నూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు.సి.సి.రోడ్లు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి,త్రాగునీరు,సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులను వేగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో చేపట్టిన వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ... మధ్యాహ్న భోజనం, విద్యాబోధన,పారిశుద్ధ్యం ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఓటర్లకు అండగా ఎస్ఐఆర్ సహాయ కేంద్రం

-న్యూ నరసింహ నగర్‌లో ప్రారంభం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 19:

ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని న్యూ నరసింహ నగర్‌లోని శ్రీ వాగ్దేవి పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ సహాయ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రత్యేక ఓటర్ల నమోదు, సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయం అందించాలనే ఉద్దేశంతో న్యూ నరసింహ నగర్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాన్ని సకాలంలో పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. హెల్ప్‌డెస్క్‌లో ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో సహాయం చేయడంతో పాటు, అవసరమైన సమాచారం, మార్గదర్శకాలు అందించారు. ప్రజల్లో ఓటరు జాబితా సవరణపై అవగాహన పెంపొందించడం, ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా సహకరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేసుకున్న ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సేవలు, సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంలో చేరిన అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ బి . ఆనంద్




ఆత్మకూరు జూలై 19 వార్త తెలంగాణ పత్రిక;

అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ బి .ఆనంద్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గంలో అధికారికంగా చేరారు. ఆదివారం వెలుగోడు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ రఫీ పార్టీ కండువా కప్పి ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పి. లజరాస్ పాల్గొని కామ్రేడ్ ఆనంద్‌కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కామ్రేడ్ ఆనంద్ మాట్లాడుతూ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వై.కె. వర్గం నంద్యాల జిల్లా కమిటీ అనుసరిస్తున్న విధివిధానాలు, కార్యాచరణ పట్ల విభేదాల కారణంగా తాను ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. విప్లవ రాజకీయాలను ప్రజా ఉద్యమాలతో ముడిపెట్టి ముందుకు తీసుకెళు _న్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం సిద్ధాంతాలు, పార్టీ విధానం తనను ఆకర్షించాయని, అందువల్ల ఆ సిద్ధాంతాన్ని అనుసరిస్తూ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాల్లో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ రఫీ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి, రైతులు--కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన పోరాడతామని చెప్పారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పి. లజరాస్ మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసే ప్రతి ఒక్కరినీ పార్టీ ఆహ్వానిస్తుందని, కామ్రేడ్ ఆనంద్ చేరికతో కార్మిక, రైతు, కూలీ ఉద్యమాలకు కొత్త ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంతోపాటు అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు చాంద్ బాషా, రవి, నాగార్జున ముబారక్ , వెంకట ఐఎఫ్టియు నాయకులు శీను హరి విష్ణు నాయక్, మల్లికార్జున మరియు 50 మంది సభ్యులు కార్యకర్తలు, రైతు కూలి సంఘం సభ్యులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో.. మాలమహానాడు ఐకమత్యంతో హక్కులను సాధించుకుందాం

-1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు చేయాలి
-కాపుల వీధి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టి
-మా జాతి మనుసులని గెలుచకున్న నాయకుడు
-కాపు ఉద్యమ నేత మాజీ మంత్రీవర్యులు ముద్రగడ పద్మనాథంకు నివాళులు అర్పించిన నాయకులు.
-ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 100% దళితులకే ఖర్చు పెట్టాలని పిలుపు.
-మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ డిమాండ్.




విజయవాడ జులై 19 వార్త తెలంగాణ పత్రిక;

ఏలూరు నగరంలో ఆదివారం మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల మరణించిన కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత క్రైస్తవులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నల్లి రాజేష్ మండిపడ్డారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలి. మతం మారినంత మాత్రాన దళితులకు రావాల్సిన రిజర్వేషన్లు, హక్కులు కాదనడం సరికాదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తున్నారని నల్లి రాజేష్ విమర్శించారు. సబ్ ప్లాన్ నిధులు 100 శాతం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికే ఖర్చు పెట్టాలి. దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. "దళితులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి" అని పేర్కొన్నారు. మాల మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు అలగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దళితులు నాయకులు అందరూ కలిసి మన సమస్యల మీద పోరాడుదాం అని పిలుపునిచ్చారు.

**ఏలూరు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

ఈ సమావేశంలో ఏలూరు జిల్లా మాలమహానాడు నూతన కార్యవర్గాన్ని నాయకులు ఎన్నుకున్నారు. మాల మహానాడు ఏలూరు జిల్లా అధ్యక్షులుగా బోరుగడ్డ కిషోర్ ను, రాష్ట్ర యువజన ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సుంకర రాజేష్ ను, జిల్లా యువజన అధ్యక్షులుగా రామాల ఆనంద్ ను, రాష్ట్ర కార్యదర్శిగా పీతల కృష్ణ మూర్తి, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు జంగం వెంకటరత్నం, ఏలూరు మండల అధ్యక్షులుగా మాతంగి సంగీత్ రామ్, ఏలూరు డివిజన్ అధ్యక్షులుగా కర్ర చందు, ఏలూరు టౌన్ అధ్యక్షులుగా పయ్యావుల కళ్యాణ్, కైకలూరు నియోజకవర్గం అధ్యక్షులుగా యాళ్ల దాసు, కలిదిండి మండల అధ్యక్షులుగా తాటి చిన్న,ఎన్నుకున్నారు... జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, దళితుల సమస్యలపై పోరాడతామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహాసేన అధ్యక్షుడు అలగ రవికుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండే నగేష్, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు వెలగపల్లి బేబి సరోజినీ ,తొర్లపాటి శ్రీనివాస్, విప్పర్తి ప్రభాకర్, రొక్కాల నాగరాజు, మణుగూరు మాజీ సర్పంచ్ మనగాటి సీతారత్నం వెంపల రాజు, సింగవరపు మనోజ్, మద్రే సామ్యూల్ సరిళ్ళ రఘు, చాబత్తుల రవి, చమళ్ళమూడి రాము, మత్తే కృపావరం గుదే నవీన, సుంకర ప్రభు,మొనగాటి ఆనంద్,జిల్లా నలుమూలల నుంచి పలువురు మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆత్మకూరు బస్టాండ్‌లో అధ్వాన్న పరిస్థితులు

-ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు
-గుంతలమయంగా మారిన బస్టాండ్

ఆత్మకూరు, జులై 19 తెలంగాణ పత్రిక;:

హనుమకొండ జిల్లా ఆత్మకూరు బస్టాండ్ ప్రాంగణం పూర్తిగా గుంతలు, బురద నీటితో నిండిపోయి అధ్వాన్నంగా మారింది. దీంతో ప్రతిరోజూ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ డ్రైవర్లు కూడా బస్సులను సురక్షితంగా నడపలేక ఇబ్బందులు పడుతున్నారు.

**-ప్రమాదాలకు నిలయంగా మారిన బస్టాండ్**

బస్టాండ్‌లోని రహదారులు పూర్తిగా దెబ్బతినడంతో బస్సులు నెమ్మదిగా నడవాల్సి వస్తోంది. బస్సులు లోపలికి, బయటకు వెళ్లే సమయంలో ట్రాఫిక్‌కు




అంతరాయం కలుగుతోంది. ప్రయాణికులు బస్సులు ఎక్కే, దిగే సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వెనుక వచ్చే వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**-వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆత్మకూరు బస్టాండ్‌లోని గుంతలను పూడ్చి, రహదారులను శాశ్వతంగా మరమ్మతు చేసి ప్రయాణికులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము.

**- తెలుగుదేశం పార్టీ డిమాండ్**

ఆత్మకూరు బస్టాండ్ దుస్థితిని తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది: కోదండరాం

భీమదేవరపల్లి, జూలై 19 తెలంగాణ పత్రిక; :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్సీ, ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆదివారం నిర్వహించిన ఉద్యమకారుల అభిప్రాయ సేకరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఒక వ్యక్తి కృషి ఫలితం కాదని, ప్రజల సమిష్టి పోరాటంతోనే సాధ్యమైన చారిత్రక విజయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 679 ప్రకారం మాజీ ఎంపీ కే. కేశవరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ 1969



తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర సాధన వరకు వివిధ దశల్లో పాల్గొన్న ఉద్యమకారుల అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరి పాత్రను సమగ్రంగా పరిశీలించి తుది జాబితా రూపొందిస్తామని తెలిపారు. కళాకారులు, కవులు, పాత్రికేయులు, ప్రజా సంఘాల కార్యకర్తల గుర్తింపుపై వచ్చిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ఈ నెలాఖరు వరకు అభిప్రాయ సేకరణ కొనసాగుతుందని, అనంతరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఉద్యమకారులకు సత్కారం, సంక్షేమం, సహాయం అందేలా ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, పంటనష్టాన్ని అంచనా వేసి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జేఏసీ నియోజకవర్గ చైర్మన్ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ప్రకాష్, యాదగిరి, స్వామి, ప్రవీణ్, వజ్రమ్మ, రాజేశ్వరి తదితర ఉద్యమకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అండగా కాంగ్రెస్

-బండారి లేఔట్‌లో ఎస్ఐఆర్
-2026 సహాయ కేంద్రం ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 19:

ప్రత్యేక ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026)లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయం అందించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 275వ డివిజన్ బండారి లేఔట్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్--2026 మెగా సహాయ కేంద్రాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. 275వ డివిజన్ బండారి లేఔట్ అధ్యక్షుడు వరగాని వాసు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి



మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమంపై ప్రతి ఓటరికి పూర్తి అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారాన్ని అందించడం, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం కోసం ఈ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదు కావడంతో పాటు, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు నిబంధనల ప్రకారం పూర్తయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన ఆయన, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గర్జించిన కవితమ్మ కోరుట్ల పాంచజన్య సభలో ప్రజా శంఖారావం.!

అవినీతిపై రాజీలేని పోరాటం.. ఐదు సూత్రాల సంకల్పంతో తెలంగాణ రక్షణ సేన ప్రస్థానం కోరుట్ల, జూలై 19 తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజా హక్కులను కాపాడటమే ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోరుట్ల గడ్డపై సరికొత్త చరిత్రను లిఖించింది. ఇక్కడ నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'కు ప్రజలు, శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. ఈ బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత డాక్టర్ రఘు గారు తమ అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేనలో చేరారు. వారికి పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత గారు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ రఘు గారి చేరికతో కోరుట్ల ప్రాంతంలో పార్టీకి వేయ్యి ఏనుగుల బలం చేకూరిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కవిత గారు ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై, తన రాజకీయ ప్రస్థానంపై నిప్పులు చెరిగారు.

**అవినీతిని ప్రశ్నిస్తే కుట్రలు.. అస్తిత్వం కోసం నూతన శకం!**

సభలో కవిత గారు మాట్లాడుతూ, తాను సుదీర్ఘ కాలం పాటు నమ్మిన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించానని గుర్తుచేశారు. అయితే, పార్టీలో జరిగిన అవినీతిని, వెనుకబడిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని అంతర్గతంగా ప్రశ్నించినప్పుడు తనపై కుట్రలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని స్వార్థ శక్తులు ఓర్వలేక తనను సొంత ఇల్లు లాంటి పార్టీ నుండి బయటకు పంపించేశాయని, అయినా తాను అధైర్యపడకుండా ప్రజా సేవకే అంకితం కావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తిరిగి ఆ పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని ఆమె ఘంటాపథంగా స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రముఖులతో చర్చించి, తెలంగాణ ఆత్మగౌరవం కోసం, ప్రజల అభ్యున్నతి కోసం 'తెలంగాణ రక్షణ సేన'ను స్థాపించినట్లు వెల్లడించారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యం.. ఎండిపోతున్న గోదావరి, విలవిలలాడుతున్న రైతాంగం**

ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కవిత గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వాతావరణ నిపుణులు ముందే హెచ్చరించినా ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన లేదని మండిపడ్డారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా గోదావరి నదిలో నిల్వ ఉండాల్సిన నీరు అడుగంటిపోయిందని, సాగునీరు పక్కన పెడితే తాగునీటికే దిక్కులేని పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్, మునుపటి అధికార పార్టీలు కేవలం రాజకీయం చేస్తున్నాయని, మేడిగడ్డతో సంబంధం లేకుండా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాల వల్లే మెట్ పల్లి, కోరుట్ల, ఇబ్రహీం పట్నం పరిధిలో వేలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ హామీని సగం మందికి కూడా అమలు చేయలేదని, రసాయన ఎరువుల కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఏ సమస్యపై ప్రశ్నించినా ఎదురుదాడి చేయడమే ఈ ప్రభుత్వ విధానంగా మారిందని ధ్వజమెత్తారు.

**పేదల పక్షాన ఐదు అస్త్రాలు.. 'పాంచజన్య' సంకల్పం!**

అధర్మంపై యుద్ధానికి శ్రీకృష్ణుడు పూరించిన పాంచజన్యం స్ఫూర్తితోనే, తాము పేదల జీవితాల్లో మార్పు కోసం ఐదు కీలక అంశాలతో ముందుకు వస్తున్నట్లు కవిత గారు ప్రకటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయబోయే విప్లవాత్మక మార్పులను ఆమె వివరించారు: ఉచిత మరియు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేక పేదలు సైతం ప్రైవేటు విద్యాసంస్థలను ఆశ్రయించి అప్పులపాలవుతున్నారు. తమ ప్రభుత్వం వచ్చాక, పిల్లలు ఎంత పెద్ద విద్యాసంస్థలో చదివినా ఆ పూర్తి రుసుమును ప్రభుత్వమే భరిస్తుందని మాట ఇచ్చారు. సంపూర్ణ ఉచిత వైద్యం ఆరోగ్యశ్రీ పరిమితులను తొలగించి, ఎంత పెద్ద జబ్బు వచ్చినా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని, వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అవినీతిని అరికడితే ఉచిత విద్య, వైద్యానికి బడ్జెట్ కొరత ఉండదని లెక్కలతో సహా నిరూపించారు. యువతకు అండ -- స్వయం ఉపాధి నిరుద్యోగ యువతను నమ్ముకుని, వారి సరికొత్త ఆలోచనలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ. 2 లక్షల నుండి రూ. 20 కోట్ల వరకు రుణాలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలను స్థాపించేలా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు.

రైతే రాజు -- ప్రత్యేక సేవలువ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో (రెవెన్యూ, పోలీస్ స్టేషన్ తదితర) రైతుల సమస్యల త్వరితగతిన పరిష్కారం కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.

సామాజిక న్యాయం సర్వమానవ సౌభ్రాతృత్వం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నదే తమ ధ్యేయమన్నారు. వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, వెనుకబడిన వర్గాల (బీసీ) రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంలో గిరిజనులకు (లంబాడాలు) మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. ముస్లిం మైనారిటీల ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం, రాష్ట్రంలో గంగా-జమునా తహజీబ్ సంస్కృతిని కాపాడటం కోసం తెలంగాణ రక్షణ సేన పెద్దపీట వేస్తుందని పిలుపునిచ్చారు. తెలంగాణ రక్షణ సేన రాబోయే ఎన్నికల్లో అత్యంత బలమైన శక్తిగా అవతరించి, ప్రజా ప్రభుత్వ స్థాపనకు పునాది వేస్తుందని, తంగేడు, గుమ్మడి, గౌరమ్మ పూల గుర్తున్న తమ జెండాను, తమను ఆశీర్వదించాలని కవిత గారు ప్రజలను కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143